


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 20 అక్టోబర్ 2025 11 పేజీలు


# కోటి కాంతుల "దీపావళి"..

- వెలుగులు తెచ్చే పండుగ.
- చెడుపై మంచి విజయానికి సూచికగా..
- టపాసులు పేల్చడం వెనకా.. ఓ ప్రత్యేకత..
- కొత్త వ్యాపారాలకు శుభ ముహూర్తం..
- లక్ష్మీ పూజలు.. కేదారేశ్వర వ్రతాలు..



సూర్య కాల్వ శ్రీరాంపూర్



అందరి జీవితాల్లో చీకట్లను పారద్రోలి కోటి కాంతులను నింపే దీపావళికి ఎంతో ప్రత్యేకత ఉంది.. వెలుగులు తెచ్చే పండుగగా.. చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా.. ఈ పండుగను ప్రజలంతా ఎంతో వేడుకగా జరుపుకుంటారు.. తెలుగు పండుగల్లో ఒక రాక్షసుడి మరణాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం నరక చతుర్దశి విశిష్టత..ప్రతి ఇంటిలో దీపాలతో అలంకరించి లక్ష్మీదేవిని పూజించి ఇంటిల్లిపాది సంతోషంగా చేసుకునే పండుగ.. దీపాల కాంతుల మధ్య చిన్నారుల కేరింతలు.. పెద్ద వారి పూజలు.. టపాసుల మోతతో అమావాస్య చీకట్లను చీల్చుకుంటూ ప్రతి ఒక్కరి ఇంట్లో వెలుగులు నింపేదేది దీపావళి ఎంతో విశిష్టత ఉంది..

2లో

ఆదివాసి పల్లెల్లో దండారి సంబరం..

## గూడాల్లో గుస్సాడి పండుగ

- గిరిజన గ్రామాలలో మొదలైన దండారి(దీవాలి)పండుగ.
- గుస్సాడి నృత్యాలతో.. కోలాహలంగా గ్రామాలు

సూర్య, రాయికల్

8లో








## "క్యాబినెట్‌లో జరిగిన ప్రతీ అంశాన్ని సిద్దిపేట వెంకటేశ్వర స్వామి సాక్షిగా చెబుతా"

- వచ్చే శనివారం నేను గుడికి వస్తా? లేదా మీరే డేట్ టైమ్ చెప్పండి
- మాజీ మంత్రి హరీష్ రావుకు ఛాలెంజ్ విసిరిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

2లో



సూర్య కరీంనగర్ ప్రతినిధి

"సిద్ధిపేట వెంకటేశ్వర స్వామి ఆలయానికి రానున్న శనివారం వస్తా. నా తల్లిదండ్రులపై ప్రమాణం చేసి, క్యాబినెట్‌లో జరిగిన ప్రతి అంశాన్ని స్వామి సాక్షిగా చెబుతా," అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ...మాజీ మంత్రి హరీష్ రావ్‌కు సవాలు విసిరారు. కరీంనగర్లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు."డేట్, టైమ్ నేనే చెబుతున్నా సిద్ధమా హరీష్ రావు? లేక నువ్వే (మిగతా 2లో)













# కోటి కాంతుల "దీపావళి"..



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

**- ఈసారి రెండు రోజుల అమావాస్య..!**

నిశిధి నిశ్శబ్దాన్ని బాణాసంచ మోతతో చెల్లా చెదురు చేసే సంబరాల కేలి.. ధనలక్ష్మి.. ధైర్యలక్ష్మిని ప్రత్యేకంగా కొలిచే ఈ పండుగను ఈ ఏడాది జరుపుకోనున్నారు. అయితే ఈసారి అమావాస్య సోమవారం, మంగళవారం రెండు రోజులు ఉండడంతో ప్రజలు తర్జన భర్జన పడుతున్నారు. రెండు రోజులు పండుగ వేడుకలు జరుపుకోనున్నారు. మరి ఎందుకు ఆలస్యం దీపాలు వెలిగించి.. సంబరాలు చేసుకుందాం.. పదండి.

**- జ్యోతి పరబ్రహ్మ స్వరూపం..**

జ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా మనోవికాసానికి ఆనందానికి నవ్వులకు సద్గుణ సంపత్తులకు ప్రతీక. మనలో అజ్ఞానము అహంకారాన్ని పారద్రోలి జ్ఞాన దీపం వెలిగించి తద్వారా జగత్ శాంతి చేకూరాలని ప్రార్థిస్తాం. దీపారాధన చేసే ఆనవాయితీ వేలాది సంవత్సరాల నుంచి వస్తుంది. మహాలక్ష్మి నూనెలో నీటిలో అశ్వయుజ బహుళ త్రయోదశి నుంచి కార్తీక శుద్ధ విద్య వరకు నివాసం ఉంటుందట అందుకే ఆ రోజుల్లో ప్రమిదలతో ఇల్లను అలంకరిస్తారు. అశ్వయుజ బహుళ పేరు చతుర్దశ నుంచి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో దీపాలను వెలగిస్తారు. చివరకు ఈ దీపాలను ముత్తైదువులు కోనేరు నది చెరువు తదితర జలాశయాల్లో వదులుతారు.

**- నరకాసుర అంతం.. దీపావళి ఆరంభం.**

సోమవారంతో దీపావళి పండుగ ప్రారంభమవుతుంది. కృతయుగంలో ఇరనాక్షణ్ణి వధించిన వరాహ స్వామికి భూదేవికి అసుర సన్యా సమయంలో జన్మించిన వాడే నరకాసురుడు. లోక కంటకుడైనప్పటికీ అతని తండ్రి అయిన విష్ణువు వధించరాదని, తల్లి చేతిలోనే మరణం పొందేలా వరం పొందుతుంది భూదేవి. విష్ణువు ద్వాపర యుగములో శ్రీకృష్ణుడిగా జన్మించగా.. భూదేవి సత్యభామగా జన్మిస్తుంది. అప్పటికే నరకాసురుడు మూడు లోకాలను సాధుసంతులను మునులను ఇక్కట్లు పెడుతుంటాడు. అతడి ఆకృత్యాలను అరికట్టడానికి సత్యభామ సమేతుడై శ్రీకృష్ణుడు యుద్దానికి బయలుదేరుతాడు. నరకాసురుడికి శ్రీకృష్ణుడికి మధ్య బీకర సంగ్రామం జరుగుతుంది. తన చేతిలో నరకాసురుడు మరణించే అవకాశం లేనందున కృష్ణుడు మూర్చబోయినట్లు నటిస్తాడు. ఈ సందర్భంలో భూదేవి అంశమైన సత్యభామ ధనస్సుతో నరకాసురుని వధిస్తుంది. అనంతరం పుత్ర ప్రేమతో నరకాసురుని పేరు కలకాలం నిలిచి ఉండేలా చేయమని సత్యభామ వేడుకుంటుంది. దీంతో దీపావళి రోజును నరక చతుర్దశిగా పిలుస్తారని శ్రీకృష్ణుడు వరం ప్రసాదించాడు. అలా ఏర్పడిందే నరక చతుర్దశి మరోవైపు నరకాసురుడి పీడ విరుగుడైనందున ప్రజలు సంబరాలు జరుపుకుంటారు.

**- లక్ష్మీ పూజలకు ఎంతో విశిష్టత..**

దీపావళి రోజున లక్ష్మీ పూజలకు ఎంతో విశిష్టత ఉంది. దుర్వాసుడనే మహర్షి ఓసారి ఇంద్రుడి ఆతిథ్యానికి తృప్తి చెంది ఒక మహి మాన్వితమైన హారాన్ని బహుకరిస్తాడు. ఇంద్రుడు దానిని తిరస్కార భావంతో తన వాహనమైన ఐరావతం ఏనుగు మెడలో వేస్తాడు. అది హారాన్ని కాలితో తొక్కిస్తుంది.

**- కేదారేశ్వర వ్రతం.. ఎంతో శుభకరం..**

అశ్వయుజ బహుళ చతుర్దశిన దీపావళి వస్తుంది. ఈరోజు చాలావరకు ఇల్లల్లో నోములు నిర్వహించడం ప్రతిఏటా సంప్రదాయంగా వస్తోంది. పండుగనే కేదారేశ్వరి వ్రతం అంటారు. కేదారేశ్వరి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. దసరా సంక్రాంతితోపాటు దీపావళికి కొంతమంది బొమ్మల కొలువు నిర్వహిస్తుంటారు.

**- నోముతో సత్ఫలితాలు..**

ఒకసారి పార్వతీ పరమేశ్వరులు కూర్చుని ఉండగా బృంగిరిట అనే రుషి వచ్చి పరమేశ్వరుడికి మాత్రమే ప్రదక్షిణం చేసి నమస్కరిస్తాడు. ఇది గమనించిన పార్వతి ఎందుకు పరమేశ్వరుడు ఒక్కడికి ప్రదక్షిణం చేశారని అడుగుతుంది. అందుకు ఆ రుషి మాట్లాడుతూ పరమేశ్వరుడు రుషి బ్రహ్మజ్ఞానము పొందాడని ఒకవేళ పార్వతి కూడా తపస్సు నోములతో పరమేశ్వరుడితో సాగభాగము పొందగలిగితే మహా రుషులు సైతం చేసే ప్రదక్షిణ నమస్కారం పొందవచ్చని చెప్తాడు. అప్పుడు పార్వతి దేవి అప్పటినుండి 18 ఏళ్లు క్రమము తప్పక కేదారేశ్వరి నోము చేసి సత్ఫలితాలు పొంది అర్ధనారీశ్వరి తత్వాన్ని పొందగలిగిందని ప్రచారంలో ఉన్న గాధ.

**- సకల సంపదలు ఇచ్చే పండుగ..**

పుణ్యవతి, భాగ్యవతి అనే ఇద్దరు పుణ్య స్త్రీలు కడు పేదరికంతో బాధపడుతుంటారు. అడవికి వెళ్లి కట్టెలు తెచ్చి అమ్ముకొని జీవనం సాగిస్తుంటారు. ఈ క్రమంలో ఒకసారి అడవికి వెళ్తారు. దప్పిక వేయడంతో సమీపంలో ఉన్న నది దగ్గరికి వెళ్ళగా అక్కడ పార్వతీ పరమేశ్వరులు కేదారేశ్వరి నోము చేస్తుంటారు. ఇద్దరూ పుణ్య స్త్రీలు పార్వతి పరమేశ్వరుల దగ్గరకు నోము ప్రాశస్త్యము తెలుసుకుంటారు. అలాగే కంకణం కట్టుకుని నోము కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం తమ ఇళ్లకు వస్తారు. నోము వ్రతం నుంచి తీసుకువచ్చిన అక్షింతలను తమ ఊరి పాకలపై చల్లగా అవిపెద్ద మేడలుగా మారుతాయి. అప్పటినుండి వారు దీపావళి నాడు లక్ష్మీ నోములు ఆచరిస్తుంటారు.

**- శుభ ముహూర్తంగా భావిస్తూ..**

కొత్త వ్యాపారాలకు సైతం శుభ ముహూర్తంగా దీపావళిని భావిస్తారు. అలాగే కొత్తగా కూతురు పెళ్లి చేసిన తల్లిదండ్రులు కూడా తమ కొత్త అల్లుడికి నూతన వాహనాలను కొనుగోలు చేసి ఇచ్చేందుకు దీవవళి వేడుకగా నిలుస్తుంది.. ఎన్నో శుభ కార్యాలకు ఈ పండుగను మంచి శకునంగా చూస్తారు..

**- లక్ష్మీ పూజలతో సకల శుభాలు..**

దీపావళి అమావాస్య రోజున లక్ష్మీ పూజకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. సహస్రనామాలు అష్టోత్తరాలు దండకాలు భక్తి ప్రవక్తులతో లక్ష్మీదేవిని ప్రసన్నం కోసం పూజలు చేస్తారు. దీపావళి రాత్రి ధనలక్ష్మి సంచారం చేస్తుందని, అప్పుడు ఆమెకు ఏ ఇల్లు అందంగా కనిపిస్తే ఆ ఇంటికి ప్రవేశించి అక్కడే ఏడాదంతా ఉంటుందని ప్రజల విశ్వాసం. సకల శుభాలు, సంపదలు తెచ్చే పండుగగా దీపావళిని ప్రజలంతా సంతోషంగా జరుపుకుంటారు.

### "క్యాబినెట్‌లో జరిగిన ప్రతీ అంశాన్ని

# సిద్ధిపేట వెంకటేశ్వర స్వామి సాక్షిగా చెబుతా"

(మొదటి పేజి తరువాయి)



చెబితే నేనే వస్తా," అంటూ సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర క్యాబినెట్‌లో ప్రజా సంక్షేమం, విద్య, బీసీ రిజర్వేషన్లు, దళిత సంక్షేమం వంటి అంశాలపై లోతుగా చర్చ జరిగిందని మంత్రి తెలిపారు. "దళిత, బీసీ, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చే క్యాబినెట్ ఇది. అలాంటి క్యాబినెట్‌పై 'దండుపాళ్యం' అని అవహేళన చేయడం అన్యాయం," అన్నారు. "నీతి, ధర్మం, న్యాయం ఉంటే నా సవాల్ స్వీకరించు. తెలం గాణ ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి తప్పుదారి పట్టించడం ఎక్కడివి?" అని అడ్లూరి ప్రశ్నించారు. "నీ కుటుంబ సభ్యురాలు కవిత అక్క చేసిన వ్యాఖ్యలపై ముందు సమాధానం చెప్పు. గత 10 ఏళ్ల పాలనలో జరిగిన పాపాలు, మోసాల గురించి చెప్పింది. నేరెళ్ల ఘటనపై కవిత చేసిన ఆరోపణలకు కూడా జవాబు చెప్పు," అని అడ్లూరి నిలదీశారు. "కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎలా కూలింది? కోట్ల రూపాయల అవినీతికి బాధ్యులు ఎవరు? ముందు దానికి సమాధానం చెప్పండి. మీ హయాంలో రాష్ట్ర ఖజానా దోచుకోవడం, దాచుకోవడమే జరి గింది," అని మంత్రి మండిపడ్డారు. "2004 ముందు నీ ఆస్తులు ఎంత ఉండేవి? 2023 నాటికి ఎలాగో తెలియని రీతిలో ఆస్తులు కోట్లకు మించి అమాంతంగా పెరిగాయి. రబ్బరు చెప్పులు వేసుకున్న హరీష్ రావు కోట్ల ఆస్తులు సంపాదించారని పత్రికలే రాశాయి," అని వ్యాఖ్యానించారు. "దళితులు, బీసీలు క్యాబినెట్‌లో ఉండటం హరీష్ రావుకు తట్టుకోవడం లేదు. గతంలో ఉప ముఖ్యమంత్రి రాజయ్య, మంత్రి కొప్పుల ఈశ్వర్‌లను కూడా మీరు అవమాని ంచారు," అని అడ్లూరి వ్యాఖ్యానించారు. "కానీ ఈరోజు రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం దళితులకు, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యమంత్రి స్వయంగా నన్ను పక్కన కూర్చోబెట్టుకుని నా శాఖ సమస్యలను పరిష్కరిస్తున్నారు," అని మంత్రి వివరిం చారు. "ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం పై మా చిత్తశుద్ధిని ప్రశ్నిం చడం తగదు. ఆ తీర్మానాల సమయంలో కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రాలేదు?" అని అడ్లూరి ప్రశ్నించారు. "తెలంగాణ ఉద్యమంలో డప్పు కొట్టింది, గజ్జె కట్టింది మేమే. దళిత, బీసీ వర్గాలు అంటే కేసీఆర్‌కు గిట్టవు. గత పార్లమెంట్ ఎన్నికల్లో టీఆర్ఎస్ కార్యకర్తలే బీజేపీకి ఓటు వేయమన్నారు ు ఇది నిజం కాదా?" అని హరీష్ రావు ను ప్రశ్నించారు "మేము కాంగ్రెస్ పార్టీ సభ్యులం ు ఇది సెక్యులర్ పార్టీ. మత రాజకీ యాలతో మాకు సంబంధం లేదు. కానీ బీజేపీతో కుమ్మక్కైనవారు మీరే," అని మంత్రి స్పష్టం చేశారు. "మా కరీంనగర్ జిల్లాకు చెందిన నీటిని సిద్ధిపేటకు మళ్లించడం ఏ న్యాయం? ఇది సరికాదు. హరీష్ రావు, మీ నోరు అదుపులో పెట్టుకోండి. ప్రజా ప్రతినిధిగా మాట్లాడే బాధ్యత గుర్తుంచుకోండి," అని అడ్లూరి హెచ్చరిం చారు. "ప్రభుత్వానికి ఇంకా మూడేళ్లు సమయం ఉంది. ఆ సమయానికల్లా ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతాం. ఇప్పటికే నిరుద్యోగులకు గ్రూప్-1, గ్రూప్-2 నియామకాలు పూర్తి చేసి నియామక పత్రాలు ఇచ్చాం. పేద ప్రజల ఇల్లు సహకారం చేసే దిశగా ఇందిరామ్మ ఇళ్ళను కట్టిస్తున్నాం. అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును, అలాగే మహాలక్ష్మి లో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను నెరవేరుస్తున్నాం. మీ హయంలో పది ఏళ్ల పాటు ఈ పరీక్షలు ఎందుకు జరగలేదు?" అని అడ్లూరి ప్రశ్నించారు. "మీ హయంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయించలేకపోయారు. కనీస మద్దతు ధర ఇవ్వలేదు. మేము మాత్రం ఆర్థిక ఇబ్బందులు మధ్యా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నాం," అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,%ంష% సెల్ ప్రెసిడెంట్ కొరివి అరుణ్ కుమార్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ తాజద్దీన్, దండి రవీందర్, చెర్ల పద్మ, సమద్ నవాబ్, కొట్టెప్రభాకర్, లైక్, నాగరాజు, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## దీపావళిని సురక్షితంగా జరుపుకుందాం

### - కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ మార్గదర్శకత్వంలో దీపావళి పండుగను సురక్షితంగా, ప్రమాద రహితంగా జరుపుకోవాలని ప్రజలకు సూచనలు జారీ చేశారు. బాణసంచా లైసెన్సు కలిగిన విక్రేతల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే పేల్చాలని, పిల్లలు పెద్దల పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. అలాగే 'గ్రీన్ క్రాకర్లు' వాడాలని, నిశ్శబ్ద మండలాల్లో బాణసంచా పేల్చరాదని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 101, లేదా 112 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. సురక్షితమైన, ఆనందదాయకమైన దీపావళి జరుపుకోవాలని సీపీ గౌష్ ఆలం పౌరులను కోరారు.

## చెత్త తొలగింపు

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రం నుండి నర్మాలకు వెళ్లే ప్రధాన రహదారి గుండా వెంకటాద్రి చెరువు సమీపాన చెత్తాచెదారం ఇతర వ్యర్థాలు పేరుకుపోవడంతో " కంపు కొడుతోంది" పట్టింపు లేని అధికారులు అనే " శీర్షికన " శనివారం సూర్య ప్రచురించగా ఆదివారం గ్రామపంచాయతీ అధికారులు స్పందించి చెత్తాచెదారాన్ని తొలగించారు. రోడ్డు వెంబడి చెత్త పారబోయవద్దని, చెత్త పారబోస్తే వారిపై చర్యలు తీసుకుంటామని గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు. రోడ్డు వెంబడి చెత్త తొలగింపునకు కృషిచేసిన సూర్య దినపత్రికకు పలువురు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

**సూర్య ఎఫెక్ట్**

# శాస్త్రీయ దృక్పథంతో అశాస్త్రీయ సవాలను చేదించాలి

**- జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ**

**సూర్య, వేములవాడ**



వేములవాడలో జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా వార్షిక సమావేశం జిల్లా అధ్యక్షులు సిలివేరి సంపత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా చెలిమెల రాజేశ్వర్గారు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక శాస్త్ర ప్రచారం చేస్తూ సామాజిక రుగ్మతను తొలగించే ప్రయత్నం చేస్తుందన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్యం, అనేక సామాజిక సమస్యలపై అహర్నిశలు పోరాడుతూ సామాన్య ప్రజానీకానికి సైన్స్ ఫలాలు అందాలని కోరుకుంటుందన్నారు భారతదేశం ఇంకా అభివృద్ధి చెందిన దేశం గానే మనం చెప్పుకోవడం అనేది గమనార్హం అన్నారు. దీనికి ప్రధాన కారణం సైన్స్ పట్ల భారతదేశ కృషి ఆశించిన స్థాయిలో లేకపోవడం, ప్రపంచ దేశాల్లో నోబెల్ బహుమతి పొందడంలో మన దేశం చాలా వెనుకబడిపోయిందన్నారు. ఇంతవరకు భారత దేశం నుంచి నోబుల్ ప్రైజ్ పొందిన వారని, భారత సంతతికి చెందినవారు నలుగురు మాత్రమే ఉన్నారన్నారు. భారతదేశంలోని జ్ఞానవంతులను శాస్త్రవేత్తలను ప్రభుత్వాలు ప్రోత్సహించవలసిన అవసరం ఎంతో ఉందని అన్నారు.జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రావుల వరప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే చాలా దేశాలు శాస్త్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతా ఉంటే భారతదేశ ఇంకా మూఢనమ్మకాలు అజ్ఞాన అంధకార భావాలను ప్రచారం చేస్తూ వైజ్ఞానిక దృక్పథానికి దూరం ఉంటుందన్నారు. ఇది మరిన్ని సామాజిక సమస్యల కారణమవుతుందని, కావున ప్రజాసైన్స్ ఉద్యమకారులు, ఉపాధ్యాయులు విద్యామంతులు, మేధావులు అందరు కూడా జనవిజ్ఞాన వేదికలో భాగమై ప్రజలను మరింత చైతన్యం చేస్తూ ఒక వైజ్ఞానిక సమాజాన్ని నిర్మించాలని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు సంపత్ కుమార్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సామాన్య ప్రజానీకాన్ని చైతన్యవంత సమాజంగా శాస్త్రీయ సమాజంగా మార్చడానికి అనేక కార్యక్రమాలు చేస్తా ఉందని, అందులో చెకుముకి టాలెంట్ టెస్ట్ బాల్య దశ నుంచే శాస్త్రీయసభవాన్ని పెంపొందిస్తుందన్నారు. దీనిని విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. మహేందర్ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ చెకుముకి మాసపత్రిక విద్యార్థులకు ఎంతో విజ్ఞానాన్ని పంచుతుంది కాబట్టి అందులో సైన్సు సంబంధించిన ఆవిష్కరణకు సంబంధించిన అనేక విషయాలు విద్యార్థులకు తెలుసుకోవచ్చన్నారు.కాబట్టి చెకుముకి పత్రికను అందరు చదవాలని కోరారు. అనంతరం రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ కార్యదర్శి నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం అంజనేయులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు సి.రామరాజు, రాష్ట్ర బాధ్యులు సంపతి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బక్క గోపాల్, ద్యావనపల్లి శ్రీహరి, గంప లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి మెడపట్ల కిషన్, జిల్లా కార్యదర్శి రాజలింగం జన విజ్ఞాన వేదిక సభ్యులు : విజయ్ కుమార్,ఉత్తమ్ కుమార్ శంకర్, రాజి రెడ్డి, పండుగు రాజు, జింక శ్రీధర్, ప్రేమ్ సాగర్, నీరటి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఫైర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాష్ట్రంలో 42శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి తీవ్రంగా ఆరోపించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలకు కౌంటర్గా ఆదివారం మీడియా సమావేశంలో గోపి మాట్లాడారు.42 శాతం బీసీ రిజర్వేషన్లకు బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మద్దతు పలకడంతో పాటు ప్రభుత్వ జీవోను సమర్థించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వడాన్ని మాత్రమే తమ నాయకుడు కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యతిరేకిస్తే,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాత్రం బిజెపి పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. బిల్లు చెల్లదని దేశంలోని అత్యున్నత న్యాయస్థానం మొట్టికాయ వేసిన తర్వాత, కాంగ్రెస్ చేస్తున్న సమ్మె కోర్టుపైనా? లేక సరైన జీవో ఇవ్వలేని సీఎం రేవంత్ రెడ్డిపైనా అని గోపి ప్రశ్నించారు. ఇది కేవలం బీసీలను మభ్యపెట్టే చర్యే అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెబుతున్న రిజర్వేషన్ ప్రకారం రాష్ట్ర కేబినెట్లో 8 మంది బీసీ మంత్రులు ఉండాల్సి ఉండగా ఎంత మంది ఉన్నారని ప్రశ్నించారు. మిగిలిన స్థానాల కోసం ఆది శ్రీనివాస్ రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తారా అని సవాల్ విసిరారు. బీసీలపై ప్రేమ ఉంటే, బీసీ విద్యార్థులకు రావాల్సిన 8000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ఎందుకు నిలిపేశారని ఆయన నిలదీశారు.42 శాతం రిజర్వేషన్ కేవలం బీసీలకు మాత్రమే ఇస్తే, దాన్ని ప్రధానమంత్రి ద్వారా ఆమోదింపజేసే బాధ్యత తాను తీసుకుంటానని బండి సంజయ్ ఇదివరకే చెప్పారని, ఆ ధైర్యం కాంగ్రెస్‌కు ఉందా అని గోపి ప్రశ్నించారు.అమలుగాని '420 హామీలు' ఇచ్చి ప్రజలను మోసం చేయడాన్ని కాంగ్రెస్ ఆపాలని, బీజేపీ ప్రశ్నలకు ఆది శ్రీనివాస్ సమాధానం చెప్పాలని గోపి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు మ్యాన రాంప్రసాద్, పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, బిజెపి నాయకులు,మహిళా నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ మరిన్ని సేవలతో ముందుకుసాగాలి

**- ఉచిత వైద్య శిభిరం అభినందనీయం**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య,వేములవాడ**



వేములవాడ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ, లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ రాజన్న వారి ఆధ్వర్యంలో సన్రైజ్ హాస్పిటల్స్ కరీంనగర్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై, ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూలయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ వారు సన్రైజ్ హాస్పిటల్స్ వారు సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని కొనియాడారు.లయన్స్ క్లబ్ ఎన్నో విధాలుగా సామాజిక సేవ చేస్తున్నారని, వైద్య శిబిరానికి వచ్చిన వారిని పరీక్షించి వారికి తగిన మందులను అందిస్తున్నారని తెలిపారు.దేశంలో గాని రాష్ట్రంలోగాని ఎప్పుడు ఏ విపత్తు వచ్చినా లయన్స్ క్లబ్ వారు సౌజన్యం తప్పకుండా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కృత నిశ్చయంతో ఉందని, ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీని ప్రారంభిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షలకు పెంచడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద వారిని ఎన్ని చేసిన ప్రయివేటు రంగం వారు కూడా తమ వంతు సహకారం పేదవారికి అందిస్తున్నారని, లయన్స్ క్లబ్ వారు రానున్న రోజుల్లో ఇంకా మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోవాలని ఆకాంక్షించారు.

## ప్రతి దీపం ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాల కాంతులు నింపాలి

**- జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**

**సూర్య జిగిత్యాల ప్రతినిధి**



ఈ దీపావళి పండుగ దీపాల కాంతులు చీకట్లను తొలగించి మీ జీవితంలో కొత్త ఆశల్ని నింపి, మీకు అత్యంత సంతోషాలు విజయాలను అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు కలెక్టర్ హృదయపూర్వకంగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్రీడలు మానసికోల్లాసన్ని కల్గిస్తాయి

**సూర్య చందుర్తి.**



మై భారత్,నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ల్,షటిల్, చెస్, రన్నింగ్ పోటీలు చందుర్తి మండలకేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజున విజయవంతంగా ముగిశాయి. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా నిర్వాహకులు రాఖేష్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసన్నీ కల్గిస్తాయని యువత క్రీడాలా పట్ల ఆసక్తి చూపాలి అని అన్నారు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు క్రీడాకారులందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పని శ్రీనివాస్ పులి సత్యం ఎండి అజీమ్, చిలుముల హనుమాయ చారి, మట్కామ్ మల్లేశం క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న 4వ మహాసభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల 26న జిల్లా నాలుగో మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..ఏఐటియుసి రాజన్న సిరిసిల్ల జిల్లా నాలుగో మహాసభ వేములవాడ లోని గుమ్మి పుల్లయ్య భవనంలో ఈనెల 26న జరగబోతోంది అన్ని రంగాల కార్మికులకు ప్రతి కార్మికుడికి 26,000 వేతనం ఇవ్వాలని అందరినీ కూడా పర్మినెంట్ ఉద్యోగస్తులుగా చేయాలని ఈ నాలుగో మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని భవిష్యత్తు పోరాటాల కార్మిక వర్గాల పోరాటాల కోసం నిరంతరం పోరాటాలు చేయడానికి కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగం అంజయ్య, సిపిఐ నాయకులు నారాయణ, ఎల్లం,బానోతు. మంగ్యా, అంకమల్ల. రాజయ్య, బండి శ్యామ్, యాస సన్నీ, సిపిఐ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిసిల రిజర్వేషన్ల పై ఐక్య పోరాటం చేయాలి

**- రజక సంఘ నాయకులు సారయ్య**

**సూర్య, హుజురాబాద్**



బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడం కోసం పార్టీలకతీతంగా ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు ఐక్యంగా పోరాటం చేయాలని రజక సంఘ రాష్ట్ర నాయకులు కొలిపాక సారయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ...బిసి లను ఇప్పటి వరకు అన్ని రాజకీయ పార్టీలు ఓట్ల కోసమే వాడుకున్నారని అన్నారు. బిసి ల సంక్షేమం కోసం అవి చేస్తాం... ఇవి చేస్తాం అని చెప్పిన వారే కానీ చేసిన వారు లేరని అన్నారు. స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లు అయినా బిసిలకు సరైన అవకాశాలు ప్రాతినిధ్యం అన్ని రంగాల్లో లభించడం లేదని అన్నారు. ప్రస్తుతం బిసిలలో చైతన్యం పెరిగిందని, తెలంగాణ సాధన కోసం చేసిన పోరాటం మాదిరిగా బిసిల రిజర్వేషన్ల కోసం ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. శనివారం జరిగిన బిసి బందు సక్సెస్ తో రాష్ట్రంలో ప్రతి ఒక్కరిలో బిసిలలో ఉన్న బలమైన కోరిక గురించి అవగతమైందని అన్నారు. ఇదే స్ఫూర్తితో బిసిలంతా ప్రణాళిక బద్ధంగా పోరాటం చేసి రిజర్వేషన్లను సాధించుకోవాలని అన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

సోమవారం 20 అక్టోబర్ 2025 

# ప్రగతి పాఠశాల పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని ప్రగతి పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 1999–2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇరవై ఐదు సంవత్సరాల తర్వాత పూర్వ స్నేహితులు, గురువులు ఒకే వేదికపై కలుసుకోవడంతో శివాజీ రెడ్డి గార్డెన్ ప్రాంగణం ఆనందోత్సాహాలతో కళకళలాడింది. పూర్వ విద్యార్థులు తమ విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు.ఆ రోజుల్లో నేర్చుకున్న విలువలు,ఆచారాలు తమ జీవిత విజయాలకు పునాది అని వారు గుర్తుచేసుకున్నారు. గురువులు విద్యార్థుల విజయాలను ప్రశంసిస్తూ, "విద్యార్థుల విజయాలను గర్వకారణం" అన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ ఈ సిల్వర్ జూబ్లీ వేడుక కేవలం జ్ఞాపకోత్సవం మాత్రమే కాదు,పాఠశాల చరిత్రలో ఒక గర్వకారణమైన అధ్యాయం అని, పూర్వ విద్యార్థుల అనుబంధం, ఆత్మీయత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎలగందుల శ్రీనివాస్, ఇనుగందుల రవి,ఖదీర్, చంద్రశేఖర్,సత్యం,ఆజం,రవీందర్,రాజేశం,భూమయ్య,రాజన్న,పూర్వ విద్యార్థులు గుజ్జులా కిరణ్ రెడ్డి,గుట్ట సాయి కృష్ణ,బత్తిని ప్రణీత్,ఎన్నం మహేష్, జక్క రంజిత్,సర్ది జైపాల్, గజ్జి వేణు,ఎద్దండి దివాకర్ రెడ్డి,కార్తీక్,రాజేందర్ రెడ్డి,చింత రాజేష్,సోహెల్,హరికృష్ణ, భాగ్యలక్ష్మి, సునీత, అన్నపూర్ణ, కాయితి మానస,విజిత పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో
# వంటశాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం పైడిమడుగు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించే మధ్యాహ్నం భోజన వంటలకు వంటశాల లేకపోవడంతో అసౌకర్యాలకు గురవుతుండగా సౌకర్యాలకు గురవుతుండగా విద్యా కమిటీ నాయకులు పాఠశాల సిబ్బంది విద్యాశాఖ అధికారులు జువాడికి విన్నవించగా జోడి నర్సింగ్ రావు వెంటనే మంత్రుల మంత్రులతో మాట్లాడి ఇందులో మంజూరు చేయించి వంటశాల నిర్మాణానికి భూమి పజ నిర్వహించే శ్రీకారం చుట్టారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు భూమి పూజ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే విద్యార్థులకు వంట చేయడానికి ఇబ్బందిగా ఉన్న విషయాన్ని గ్రామ నాయకులు జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా ఇట్టి విషయాన్ని ప్రభుత్వ తీసుకెళ్లి నిధులు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా ఆదివారం భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, పైడి మడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మర్రిపల్లి జనార్ధన్ పోతుగంటి శంకర్, బొల్లె నర్సయ్య,ముక్కెర లింబాద్రి, పుల్లూరు వెంకటేష్ గౌడ్,పడాల లచ్చన్న, కృష్ణారెడ్డి, మహిపాల్ రెడ్డి, ఆశిరెడ్డి, రాజేష్, నెమిల్ల రామ్మోహన్, దుంపల అశోక్, దొమ్మటి నరేందర్, దొమ్మాటి తిరుపతి, పెద్ది సత్యం, కాశి రెడ్డి, శేఖర్, అక్షయ్, సోహెల్, మోహన్ రెడ్డి, గౌతమ్, మ్యకల శ్రీనివాస్, కొంతం నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కులతత్వం అంతరించే వరకు అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమల్లో ఉండాలి
**- అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మగ్గిడి నర్సయ్య**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కులతత్వం అంతరించే వరకు అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం కాపాడబడి అమల్లో ఉండాలని అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మగ్గిడి నర్సయ్య ఆకాంక్షించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో నివాళులు అర్పించి సేవలను స్మరించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు నల్ల శ్యామ్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి మగ్గిడి నర్సయ్య మాట్లాడారు. మన దేశంలో గత దశాబ్ద కాలంగా తీవ్ర స్థాయిలో పెరిగిపోయిన కులతత్వ విధానాల నేపథ్యంలో బలహీన వర్గాలైన ఎస్సి, ఎస్టీలు కేవలం అంబేద్కరిజం ద్వారా మాత్రమే గుర్తింపు పొందుతామని స్పష్టం చేశారు. కేబినెట్ మంత్రి అయినా ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్, ఇండియన్ పోలీస్ సర్వీస్ లో ఉన్న మన గుర్తింపు అంబేద్కర్ వాదం మాత్రమే అన్నారు. ఈరోజు గొప్ప కార్యక్రమం అతిథి గా నన్ను ఆహ్వానించిన నిర్వాహకులు నల్ల శ్యామ్కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నకుమల్ల లక్ష్మీనారాయణ, మద్దెల నారాయణ రిటైర్డ్ ఎంఈఓ, ఆల్ ఇండియా అంబేద్కరయువజన సంఘం జిల్లా అధ్యక్షులు కారంగుల వసంతరావు, ఉద్యోగుల ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘం అధ్యక్షులు కాయితి శ్రీనివాస్, తెలంగాణ శక్తి ఎడిటర్ అనంతుల కాంతారావు, అడ్వకేట్ ఉమా మహేష్, బోనాల రత్నయ్య, బోన్ కంటిరవి, ప్రెజెంట్ లక్ష్మీనారాయణ, దాసరి లచ్చయ్య, కంటె అంజయ్య, శాంతయ్య, సంకె మహేష్, నల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 3న జిల్లా ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం (టి ఎస్ జి ఆర్ ఈ ఏ) ఎన్నికలను నవంబర్ 3న జగిత్యాల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల అధికారి సి వి జీవన్ రాజు, జిల్లా అధ్యక్షులు ఏ. గంగరాజం లు తెలిపారు. రాష్ట్ర సంఘం సూచన మేరకు ఎన్నికలను నిర్వహించేందుకు ఆదివారం నోటిఫికేషన్ జారీ చేసినట్లు వారు తెలిపారు. నవంబర్ 3న ఓటర్ లిస్టు ప్రకటనతో పాటు నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థుల ప్రకటన, ఓటింగ్, ఎన్నికల ఫలితాలను అదే రోజు ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మెట్పల్లి, కోరుట్ల, రాయికల్, ధర్మపురి, మల్యాల, కొడిమ్యాల, జగిత్యాల అర్బన్ యూనిట్లకు సంబంధించిన కార్యవర్గ సభ్యులు ఓటింగ్ లో పాల్గొని జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని తెలిపారు.

# ధర్మపురి క్షేత్రంలో పెరిగిన భక్తుల రద్దీ

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో భక్తుల రద్దీ పెరిగింది. ఆశ్వీయుజ మాసం కృష్ణపక్ష ఆదివారంను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానమునకు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ముందుగా పవిత్రమైన గోదావరి నదిలో స్నానమాచరించి తదుపరి స్థానిక దైవమైన శ్రీ యోగ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనుబంధ దేవాలయంలో అయిన శ్రీ ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయములను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. దేవస్థానం ఈఓ సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో భక్తులకు అన్ని విధాల వసతులు కల్పించారు.

# బిసి సంక్షేమ సంఘం జిల్లా మహిళ కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా అరవ లక్ష్మి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంకి చెందిన మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మిని జాతీయ బిసి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా మహిళ కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా నియమించినట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఆదివారం హైదరాబాద్ లోని కార్యాలయం లో కృష్ణయ్య లక్ష్మీకి నియామకపు ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ సంఘం కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరించడంతో పాటు, కౌన్సిలర్, భాజపా నాయకురాలు, బిజెపి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి గా, బిజెపి మహిళ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా ఆరవ లక్ష్మీ అందించిన సేవలను గుర్తించి ఈ హోదా కల్పించినట్లు కృష్ణయ్య చెప్పారు. మహిళల సమస్యల పరిష్కారానికి, బిసి సంక్షేమ బలోపేతానికి శాయశక్తులా కృషి చెయ్యాలని కృష్ణయ్య పేర్కొన్నారు. ఆరవ లక్ష్మీ నియామకం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ దాసరి రజనీ, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# విశ్వశాంతిలో దీపావళి ప్రత్యేక పూజలు

**సూర్య,రాయికల్**

రాయికల్ విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థినీ విద్యార్థులు అందరూ పాఠశాల ఆవరణంలో దీపాలు వెలిగించి,లక్ష్మీ దేవి పూజలో పాల్గొన్నారు.బాణసంచా కాలుస్తూ ఎంతో ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు.పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ దీపావళి పండుగ యొక్క విశిష్టతను ,గొప్పతనాన్ని విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు.పాఠశాల ఆవరణలో లక్ష్మీదేవి యొక్క గౌరవ పూజ నిర్వహించి,తర్వాత ఉపాధ్యాయులకు,విద్యార్థులకు బహుమతులు,తీపి పదార్థాలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్,ఉపాధ్యాయులు మహేష్,అప్సర్,షారు, రంజిత్, శ్రీజ, సౌజన్య, సంజన,ఇందుజా, రజిత, మమత, సాయి హర్షల, మంజుల, స్రవంతి, కవిత, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

# అలుగునూరులో అన్నదానం...

**సూర్య తిమ్మాపూర్**



అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అలుగునూర్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అక్షయ ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులకు,అక్షయ ఫౌండేషన్ అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సాయం అందించిన దాతలకు పలువురు ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 200 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిట్టి మల్ల శ్రీనివాస్ మంజుల, నీరుమల్ల శ్రీధర్ ఉమా లక్ష్మీ, నగునూరి మధుసూదన్, జిల్లా శ్రీనివాస్, సురేష్, రేపాక శ్రీను, రేపాక శ్రీను, పడకంటి రమణ,పడకండి నాగరాజు,పడకంటి కవిత ఇక నాగరాజు, చిట్టిమల్ల కిషన్ చిట్టిమల్ల కిషన్ సరిత పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
సోమవారం 20 అక్టోబర్ 2025 

# నేత్రదానం అనేది గొప్ప సేవకు నిదర్శనం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో అనారోగ్యంతో తుంగల మహేష్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు లయన్స్ క్లబ్ ఆఫ్- సెంటినరీ కాలనీ, సదాశయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించగా అనంతరం వారి కుటుంబ సభ్యులు - భార్య రమాదేవి, తల్లిదండ్రులు బక్కమ్మ సమ్మయ్య ,తమ్ముడు సుధాకర్ పుట్టెడు దుఃఖంలో కూడా గొప్ప నిర్ణయం తీసుకొని నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. ఇట్టి విషయాన్ని క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి విషయం తెలుపగా వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, వాసు లను సంప్రదించి విషయం తెలిసిన వెంటనే ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి చెందిన టెక్నీషియన్ ప్రదీప్‌ను పంపించి సురక్షితంగా



నేత్రాలను సేకరించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు దృష్టి కోల్పోయిన వారికి చూపు ఇవ్వగలిగే గొప్ప అవకాశం కలిగిందన్నారు. అనంతరం మాట్లాడుతూ నేత్రదానం అనేది ఒక అద్భుతమైన మానవతా సేవ, మనం ఈ జీవితం ముగిసిన తర్వాత కూడా, మన నేత్రాలను దానం చేయడం ద్వారా, చూపు కోల్పోయిన వారికి వెలుగునిస్తాయన్నారు. ఇది ఒక వ్యక్తి జీవితంలో చెయ్యగలిగే అత్యంత పెద్ద త్యాగం. చాలా మంది నేత్రదానం గురించి తెలియకపోవడం లేదా భయపడటం వల్ల ఈ సేవ తగ్గిపోతోందన్నారు. కానీ, నేత్రదానం ద్వారా మరొకరికి కొత్త జీవితం, కొత్త ఆశను కల్పించవచ్చు కాబట్టి ప్రతి ఒక్కరూ తమ చిత్తశుద్ధితో,మానవత్వంతో ఆలోచించి నేత్రదాతలుగా ముందుకు రావాలి. మనం ఇచ్చే ఈ చిన్న దానం ద్వారా ఎవరో ఒకరికి జీవితాంతం చూపు పొందుతారు. ఈ మానవీయ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, సదాశయ ఫౌండేషన్, మరియు తుంగల మహేష్ కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ మరియు ప్రజలు, బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ కాటం సత్యం,ఆకుల నారాయణ, సంపత్ రెడ్డి, పట్టెం రాజమొగిలి, బంగారి భూమయ్య, బెల్లాల వంశీ, పరుశరాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లలో బీజేపీ ద్వంద్వ వైఖరి మానుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీజేపీ ద్వంద్వ వైఖరి మానుకోవాలని సిపిఎం రామగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. ముత్యం రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల విషయమై తీర్మానం ప్రవేశపెట్టగా అన్ని పార్టీలు ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ కు పంపించి 6నెలలు అయిపోగా ఇప్పటివరకు గవర్నర్ ఆమోదం తెలిపి రాష్ట్రపతికి పంపాలి కానీ ఇప్పటివరకు పంపడం లేదన్నారు. బీజేపీ



ఇక్కడ మద్దతు ఇచ్చి కేంద్రం అక్కడ గవర్నర్ ద్వారా ఆపడం జరుగుతుందని, దీనిని బట్టి బీజేపీ బీసీ 42 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకమని స్పష్టంగా ఈ రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా బీసీలు అర్థం చేసుకోవాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. సిపిఎం నాయకత్వం గవర్నర్‌ను కలవడానికి పెర్మిషన్ అడిగిన ఇవ్వకపోగా అరెస్ట్ చేశారన్నారు. బీజేపీ తెలంగాణ ఎంపీలు కేంద్ర మంత్రులు చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వం దగ్గర ఇంప్లెన్స్ చేయాలని, లేని యెడల ప్రజల ఆగ్రహానికి గురి కావలసి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని కేంద్రం దగ్గరికి తీసుకుపోయి తమ నిజాయితీని తెలపాలని సీపీఎం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి.కొమురయ్య, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు ఈ.కుమార్, ఏం.వెంకటేశ్వర్లు, వి.విజయ్ కుమార్ రెడ్డి, ఎండి. అహ్మద్ పాషా, కె.సత్తయ్య, ఏం.సదానందం, బి.రాయమల్లు, ఎన్.రమణా రెడ్డి, సిహెచ్.ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద, మధ్యతరగతి విద్యార్థుల డిగ్రీ కళ సాకారం చేస్తున్న ఎమ్మెల్యే

**- పేద విద్యార్థులకు అందనున్న ఉన్నత విద్య**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్**

**సూర్య గంగాధర**

గంగాధర మండలానికి డిగ్రీ కళాశాలను మంజూరు చేయించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ ప్రాంతంలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ అన్నారు. గంగాధర మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు అయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. గంగాధర మండలం చొప్పదండి నియోజకవర్గానికి ముఖ్య కేంద్రంగా ఉందని, నాలుగు మండలాలకు చెందిన దాదాపు 20 గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం గంగాధర మండలానికి వస్తారని పేర్కొన్నారు. ఈ ప్రాంత విద్యార్థులు డిగ్రీ విద్యను అభ్యసించాలంటే 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీంనగర్ పట్టణానికి వెళ్లవలసి వస్తుందని, దీంతో వ్యయ ప్రయాసలు భరించలేక చాలా



మంది విద్యార్థులు చదువును మధ్యలోనే వదిలేస్తున్నారని పేర్కొన్నారు. గంగాధరలో డిగ్రీ కళాశాల ఏర్పాటు 20 గ్రామాలకు చెందిన వందలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఉన్నత విద్యావంతుడైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని సంకల్పించారాని గుర్తు చేశారు. తన సంకల్పాన్ని ఆచరణలో పెడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గంగాధరలో డిగ్రీ కళాశాల మంజూరు చేయించారని పేర్కొన్నారు. గంగాధర మండలంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం వల్ల వందల మంది విద్యార్థులకు ఉన్నత విద్య చదివే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో చొప్పదండి నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్‌గా ఏర్పడుతుందని తెలిపారు. గంగాధరకు డిగ్రీ కళాశాల మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎందుకు కృషి చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు చొప్పదండి నియోజకవర్గం విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య,సత్తు కనుకయ్య,రోమాల రమేష్,బుర్గు గంగన్న, వొడ్నాల యగ్నేష్, సాగి అజయ్ రావు,కర్ర విద్యాసాగర్ రెడ్డి, గుజ్జుల బాపు రెడ్డి, పడితపల్లి కిషన్,కర్ర బాపు రెడ్డి, వేముల భాస్కర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, వేముల అంజి, గరిగంటి కరుణాకర్,దోమకొండ మహేష్,ముచ్చ శంకరయ్య, మంత్రి లత మహేందర్,పడాల రాజన్న,దాతు అంజి,పెంచాల చందు,అట్ల శేఖర్ రెడ్డి,గంగాధర ప్రవీణ్, గంగినేని నవిన్, లింగయ్య,దానే ఓదెలు, పెద్దల్ల రాజేశం,ఎగుర్ల మల్లేశం,పిట్టల మల్లేశం, పలుమారి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి స్మారక క్రికెట్ పోటీలను ప్రారంభించిన నాగిశేఖర్

**సూర్య రామడుగ**

రామడుగు మండల కేంద్రంలో ఆదివారం నీలం వెంకటస్వామి స్మారకంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను బిఆర్ఎస్ నాయకులు నాగి శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్లో రామడుగు మండలం వన్నారం మానకొండూరు మండలం అన్నారం క్రికెట్ క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం చేసుకొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు.

## మంత్రి అడ్డూరి లక్ష్మణ్‌కి స్వాగతం పలికిన మాజీ ఎంపిపి

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్‌కి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ఘన స్వాగతం పలికారు. రామగిరి మండలంలోని రామయ్యపల్లె గ్రామాన్ని ఆయన సందర్శించగా తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య లు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం రామయ్యపల్లి గ్రామంలో గల ఎస్సీ కమ్యూనిటీ హాల్ (అంబేద్కర్ భవన నిర్మాణ) మరమ్మతులు మరియు విస్తరణ పనులు గురించి వినతి పత్రం అందజేశారు. అనంతరం రామయ్యపల్లె గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సోమిశెట్టి మల్లయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బావు కతేసారాల, కన్నూరి శ్రవణ్, కన్నూరి వివేక్, పూదరి రమేష్, డాడీ మల్లయ్య,పెండ్రు కమలాకర్ రెడ్డి,ఆడెపు రాజయ్య,ఆరెల్లి మహేందర్, లింగన్నపేట శ్రీను,కన్నూరి కుమార్, రాకేష్, శ్రీకాంత్, అజయ్, శంకర్, సది, సిద్దపల్లి రాంచందర్, కార్యకర్తలు మంథని నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సహకారం...

**- రోడ్డుకు ఇరుపక్కల తుమ్ములు తొలగింపు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్-రాంనగర్ మధ్య ప్రధాన రహదారిలో ఆదివారం తుమ్మలు,పిచ్చి మొక్కలు తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా తుమ్మలు అడ్డంగా ఉన్నాయని పలువురు గ్రామస్తులు మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు దృష్టికి తీసుకొచ్చారు దీంతో బ్లేడు ట్రాక్టర్ తో సింగరేణి నర్సరీ నుంచి రాంనగర్ మీదిగా రత్నాపూర్ వరకు సిమెంట్ రోడ్డు ఇరువైపులా ఉన్న తుమ్మలను తొలగించారు. లక్ష్మీ నగర్ ప్లాట్‌లో పలు ప్రాంతాల్లో తుమ్మ లను తొలగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొవ్వూరి సురేష్, భోగ సతీష్, సందేవేన కుమార్, రాజన్న, కట్ట సంతోష్, మెకానిక్ రమేష్,తన్నీరు ప్రదీప్, సూత్రం నరేష్, తదితరులు పాల్గొన్నారు

## నిత్యావసర సరుకులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని నాగా రం గ్రామపంచాయతీ పరిధిలోని పేద కుటుంబానికి చెందిన ఈట వేన రాజయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించిన విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, కుక్క ప్రసాద్, జంగిలి మల్లయ్య, ఈటవేన పర్వతాలు, గుర్రం శంకర్, పోట్ల శంకర్, పోట్ల సతీష్, పి.రవి, తదితరులు పాల్గొన్నారు.

## చెట్ల తీగ... స్వాగత తోరణమా...

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలోని ఎస్.బి.ఐ బ్యాంకు బోర్డును చెట్ల తీగలు కప్పేశాయి. బోర్డు పేరు కానరాకుండా అవి అల్లుకొని ఉన్నాయి. జరా కొత్తగా వచ్చిన మేనేజర్ సర్ వీటిని తొలగించేలా చర్యలు చేపట్టండి.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**- ధాన్యం విక్రయించిన 4రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు జామ - సింగిల్ విండో ఆధ్వర్యంలో 8గ్రామాల్లో కొనుగోలు సెంటర్లో ప్రారంభం**

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండలంలోని సుందరగిరిలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొలువలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణ రెడ్డిలు పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. 17శాతం తేమ ఉండలని,ధాన్యం తూకం వేసిన 4రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని చెప్పారు.ఏ రకం ధాన్యానికి 2389 అని,సాధారణ రకం ధాన్యానికి 2369 రూపాయలను ప్రభుత్వం మద్దతు ధరగా చెల్లిస్తుందన్నారు.



రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని తొందరపడి దళారులకు విక్రయించి నష్టపోవద్దని పేర్కొన్నారు.రైతులు పండించిన ప్రతి వరి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎవరు అధర్యపడవద్దని చెప్పారు. రైతులు పండించిన సన్న వడ్లకు 500రూపాయల బోనస్ కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని చెప్పారు.సింగిల్ విండో ఆధ్వర్యంలో మండలంలోని సుందరగిరి,బొమ్మనపల్లి,గునుకులపల్లి,చిన్న ముల్కనూర్,నవాబుపేట,రామంచ,రేకొండ,సీతారాంపూర్ సెంటర్ లను ప్రారంభించినట్లు చైర్మన్ రమణ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో విజయ్ కుమార్,సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,డైరెక్టర్లు బండి లక్ష్మి,మాచమల్ల లచ్చవ్వ,కూతురు రవీందర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య,అందె స్వామి,పేరాల లక్ష్మి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి భారతీదేవి,మహమ్మద్ కుదుపుద్దిన్,ఆలయ డైరెక్టర్ పూల లచ్చిరెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్,కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్,అందే సురేష్,బిఆర్ ఎస్ నాయకులు రామోజు కృష్ణమాచారి, తాళ్లపల్లి కిరణ్ కుమార్,ఏఈవోలు, జీపీవోలు, సింగిల్ విండో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాల్ రాజు**

**సూర్య కరీంనగర్**




రాష్ట్రవ్యాప్తంగా ఐకెపి కోఆపరేటివ్ సొసైటీ సెంటర్లలో పనిచేస్తున్న హమాలీలందరికీ ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఒకే రకమైన కూలీ రేట్లు అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జరిగిన జిల్లా హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హమాలీలకు కనీస మౌలిక సదుపాయాలు, హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు.సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం సిపిఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కూలీలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచన్న యాదవ్, జిల్లా అధ్యక్షుడు నెల్లి రాజేశం, సహాయ కార్యదర్శి పిట్టల సమ్మయ్య, నాయకులు జంగం లింగయ్య, ఓజ్జ కొమురయ్య, మొగిలిపాలెం మల్లేశం, నాళం భూమయ్య, గంగుల ఐలయ్య, పినిశెట్టి రాజు, గుర్తురి శ్రీనివాస్, శాతరాజు సంపత్, బోయిని సంజీవ్, మెరుగు కొమురయ్య, గజ్జె అంజయ్య, సాగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి వేళ నిర్లక్ష్యం వద్దు

**-ఉమ్మడి కరీంనగర్ 108 బృందం హెచ్చరిక...!!**

**సూర్య, శంకరపట్నం**





దీపావళి పర్వదినం సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా 108 ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్, కో ఆర్డినేటర్ ఇమ్రాన్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి పండుగవేళా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. దీపావళిని కాంతి పండుగగా జరుపుకుంటామ ని, కానీ నిర్లక్ష్యం, అజాగ్రత్తల వల్ల ఇది ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. టపాసులు కాల్చేటప్పుడు శ్వాసకోస సమస్యలు, అస్తమా, గుండె జబ్బులున్నవారు, చిన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించా లని సూచించారు. ఈ దీపావళి సమయంలో అత్యవసర పరిస్థితులు 5-10 శాతం పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. 108 అత్యవసర బృందం జిల్లా వ్యాప్తంగా హాట్‌స్పాట్ ప్రాంతాల్లో అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచి, ఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకునేందుకు ఏర్పాట్లు చేసిందని, కాలిన గాయాలు, వాహన సంబంధిత గాయాలు, విషపూరిత కేసులు పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు చిన్న పిల్లల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని, సురక్షితమైన, ఆనందకరమైన దీపావళి జరుపుకోవాలని కోరారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**- ఆర్ఎస్ఎస్ కరినగర్ విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళిదర్ జి**

**సూర్య కరీంనగర్**



ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వేములవాడ ఖండ ఆధ్వర్యంలో విలాసాగర్ గ్రామ పురవీధుల గుండా పథసంచలన్ కార్యక్రమం జరిగింది.అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాల మైదానంలో జరిగిన సమావేశానికి ప్రధాన వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ కరినగర్ విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళిదర్ జీ పాల్గొని స్వయం సేవకులకు మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1925లో విజయదశమి రోజున ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని అన్నారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని తెలిపారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విలాసాగర్ ఉపమండల, పరిసర గ్రామాల స్వయం సేవకులు వివిధ సంఘ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారని ఖండ కార్యవాహ కొండం పుల్లారెడ్డి తెలిపారు.

## వేగంగా అభివృద్ధి పనులు

**- యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్**

**సూర్య కరీంనగర్ టౌన్**



స్మార్ట్ సిటీ నిధులు దశాబ్దం క్రితమే వచ్చినా అభివృద్ధి జరగలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేగంగా డ్రైనేజ్, సిసి రోడ్లు వంటి పనులు జరుగుతున్నాయని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ తెలిపారు. గంగుల కమలాకర్ కాంగ్రెస్ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ప్రజా సమాధానం తప్పదని హెచ్చరించారు. ప్రజల అభివృద్ధికోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఎవరూ ఆ మార్గాన్ని అడ్డుకోలేరని అజీమ్ స్పష్టం చేశారు.

## నూతనంగా ఎంపికైన డీఎస్పీని సన్మానించిన సీఐ గాండ్ల వెంకటేశ్వర్లు

**సూర్య - మానకొండూర్**



తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూపు 1 ఫలితాల్లో ప్రతిభ కనబరిచి డీఎస్పీగా ఎంపికైన మానకొండూరు మండల కేంద్రానికి చెందిన మోదుంపల్లి మహేశ్వరిని గ్రామ వాస్తవ్యులు ప్రస్తుత చందుర్తి సిఐ,ఎస్.ఐ గాండ్ల వెంకటేశ్వర్లు,జిల్లాల రమేష్ లు ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా ఆమెను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కటిక పేదరికంలో ఎన్ని అడ్డంకులు వచ్చిన కష్టపడి పట్టుదలతో చదివి డిఎస్పీగా ఎంపిక కావడం హర్షణీయమన్నారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి నిరుపేదలకు న్యాయం చేయాలని ఆయన కోరారు

## ఘనంగా వోల్లాల వాణి జన్మదిన వేడుకలు

**సూర్య రామడుగు**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యమ ప్రముఖ గాయని అవార్డు గ్రహీత వోల్లాల వాణి జన్మదిన వేడుకలు రామడుగు మండల కేంద్రంలో వాణి అభిమానులు కలిగేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బోధసు తిరుపతి కరుణాకర్ అరవింద్ రెడ్డి రాకేశ్ వెంకటేష్ అభినయ్ గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పటల్ వర్కర్స్ కు కనీస వేతనం సామాజిక భద్రత కల్పించాలి

**సూర్య కరీంనగర్**




ప్రైవేట్ హాస్పిటల్ వర్కర్స్ కు కనీస వేతనం,సామాజిక భద్రత కల్పించాలని భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలను డిమాండ్ చేశారు.ఆదివారం కరీంనగర్ నగరంలోని ఫిలిం భవన్ లో జరిగిన ప్రైవేట్ హాస్పిటల్ వర్కర్స్ సమావేశంలో వారు మాట్లాడారు కనీస వేతనాల చట్టం ప్రకారం ప్రైవేట్ హాస్పిటల్స్ లో పనిచేస్తున్న కార్మికులకు కు కనీస వేతనం,సామాజిక భద్రత,ఈఎస్ఐ,పిఎఫ్ కల్పించాలని అన్నారు. యాజమాన్యాలు కార్మికులను శ్రమదోపిడి చేస్తున్నాయని తెలిపారు.కనీస పని గంటల నిబంధనను పాటించాలని,అదనపు పని గంటలకు అదనపు వేతనము చెల్లించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కార్మికుల తో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పసుల శ్రవణ్,తొర్తి శ్రీనివాస్,సిల్లీ ఉమేష్ గౌడ్,శ్రీనివాస్,శ్రీధర్, వెంకటేష్,దేవేందర్ నాయక్, హాస్పిటల్స్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం గ్యాస్ రాయితీ నిలిపివేత

**- శంకరపట్నం లబ్ధిదారుల ఆందోళన**

**- 8 నెలల బకాయిల కోసం నిరీక్షణ**

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని గ్రామాల్లో మహాలక్ష్మి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్యాస్ సిలిండర్ రాయితీ విషయంలో వినియోగదారులు తీవ్ర అయోమయంలో ఉన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా అర్హులైన వారికి సిలిండర్‌పై రూ. 500 రాయితీ అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. గత ఏడాది ఫిబ్రవరిలో ఈ పథకం ప్రారంభమై, మొదటి కొన్ని నెలలు లబ్ధిదారుల ఖాతాల్లో రాయితీ సొమ్ము సక్రమంగా జమ అయింది. అయితే ఆ తర్వాత నెలవారీ రాయితీ ఆగిపోవడంతో వినియోగదారులు నిరీక్షణలో ఉన్నారు. గత ఎనిమిది నెలలుగా రాయితీ నగదు అందలేదని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ లెక్కన ఒక్కో వినియోగదారుడికి రూ. 3,000కి పైగా బకాయిలు చెల్లించాల్సి ఉంది. మండలంలోని కుటుంబాలు సంవత్సరానికి కనీసం 6 సిలిండర్లు వినియోగిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఉజ్వల పథకం కింద రూ. 200 రాయితీ రెండు, మూడు నెలలకొకసారి జమవుతుండగా, రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ. 500 రాయితీ మాత్రం పూర్తిగా ఆగిపోయింది. రాయితీ జమైనప్పుడు రిజిస్టర్డ్ ఫోన్ నంబర్‌కు సందేశం వస్తుందని అధికారులు చెప్పినప్పటికి స్పష్టమైన సమాచారం లేకపోవడంతో లబ్ధిదారులు గందరగోళంలో ఉన్నారు. రాయితీ ఎప్పుడు జమవుతుందో లేదో అన్న విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వక, ఖాతాల్లో నేరుగా జమవుతుందని సమాధానమిచ్చి బాధ్యతను దాటవేస్తున్నారు. ఈ పరిస్థితి లబ్ధిదారులను నిరాశకు గురిచేస్తోంది. అధికారులు వెంటనే స్పష్టత ఇచ్చి బకాయిలను చెల్లించాలని వినియోగదారులు కోరుతున్నారు.

# నిరుద్యోగుల కుటుంబాల్లో "వెలుగులు నింపిన వేళ"

- దీపావళికి వెలుగుల జీవితాలు - దీపావళి వేళ గ్రూప్-2 ఉద్యోగాలతో
- 783 మంది కుటుంబాల్లో ఆనందం - తెలంగాణ రాష్ట్రం పులకరించిన వేళ
- సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీ మరో విజయం



**సూర్య, రామడుగు**


దీపావళి వేళ నిరుద్యోగుల కుటుంబాల జీవితాల్లో వెలుగులో నిండాయని రామడుగు మండల మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్ అన్నారు. ఆదివారం పాత్రికేయులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు వేలాది ఉద్యోగాల నోటిఫికేషన్ వేసి ఉద్యోగాలను ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంల ఎలాంటి పేపర్ లీకులు రద్దులు లేకుండా. గ్రూప్స్ 10,795 కొలువులు ఇచ్చారన్నారు.గ్రూప్-1లో 563 గ్రూప్ -3లో 1365 తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ 2లో 783గ్రూప్ -4లో 8084 ఉద్యోగాలుఇచ్చారని అన్నారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.శ్రీకాంతాచారి వేణుగోపాల్ రెడ్డి ఈషాన్ రెడ్డి యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ జీవితాలను ధారపోసి ఆత్మబలిదానాలతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారన్నారు.ఆనాటి రాజకీయ పార్టీలనాయకులు నీళ్లునిధులునియామకాలనే నినాదాన్ని తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పది సంవత్సరాలు రాష్ట్రంలో అధికారాన్ని బిఆర్ఎస్ పార్టీ చెలాయించారు కానీ నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదని ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. అప్పటి సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులు బంధువర్గాన్ని అగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్ల పరిపాలన సాగిందని దుయ్యబట్టారు.తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తున్నట్లుగా ఒక పెద్దాయన చెప్పారని మరి అంత ఆదాయం వచ్చే విద్యను యువతకు ప్రజలకు ఎందుకు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ సర్కారు తెలంగాణఉద్యమకారులకు ప్రాధాన్యం ఇచ్చిందని వివరించారు.3 కోట్లు తీసుకుని గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చారని గత పాలకులు ఆరోపణలు చేశారని మండిపడ్డారు.పేదింటి బిడ్డలు రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగం కొనగలరా? అని ప్రశ్నించారు. కష్టపడి చదివిన వారిని అవమానించే విధంగా వారు మాట్లాడారని మండిపడ్డారు. పదేండ్లకాలంలో కేసీఆర్ బిడ్డను బిర్లాను చేసిండు కొడుకును టాటాను చేసిండుఅల్లుడ్ని అంబానీ నీ చేసిండు తెలంగాణను అప్పుల పాలు చేసిందని అన్నారు.


# వానరాల గుంపులు...

- అవస్థలలో ప్రజలు

**సూర్య, హుజురాబాద్**

వానరాలలో ఐకమత్యం పెరిగిందా...!! అన్నట్టుగా గుంపులు గుంపులుగా పదుల సంఖ్యలో తిరుగుతూ ఎదురు వచ్చిన వారిని తరుముతుంటే ప్రజలు బెంబేలెత్తుతు నానా అవస్థలు పడుతున్నారు. హుజురాబాద్ పట్టణంలో ఏ వీధిలో, రోడ్డుపై, మైదానాల్లో, తోటల్లో, ఇండ్లలో ఎక్కడ చూసిన గుంపులు గుంపులుగా తిరుగుతున్న వానరాలే కనబడతాయి. వానరాల గుంపు వచ్చిందంటే సుమారు అరగంటకు పైగా ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలను, పిల్లలను భయభ్రాంతులకు గురి చేస్తూ నానా హంగామా చేస్తాయి. ఒక్క కోతిని ఏమన్నా అందామంటే... అవి ఒక్కసారిగా వారిపై దాడికి దిగుతాయి.





ఎంత అర్జెంటు పని ఉన్న ఇంటి ముందు కోతుల గుంపు ఉందంటే తప్పనిసరిగా అరగంట కంటే ఎక్కువనే ఇంట్లోనే ఉండాల్సిన దుస్థితి ప్రతి వీధిలో కనిపిస్తుంది. ఉదయం పూట వాకింగ్ వెళ్లే వారికి చెట్ల పైన కూర్చుని ఉన్న కోతులు ఒక్కసారిగా కిందికి దూకి ప్రజలను ఉరికిస్తాయి. కోతుల భయంతో పట్టణంలోని పలువురి ఇంట్లో టపాకాయలు ఎప్పుడు సిద్ధంగా ఉంచుకుంటారు. కోతుల బెడద బాగా ఉందంటే టపాకాయలు కాలుస్తూ వాటిని బయటకు పంపడానికి ప్రయత్నిస్తుంటారు. ఒక్కొక్కసారి కోతులు ఇంట్లో ఉన్న పిల్లల పై, పెద్దల పై దాడి చేయడానికి వస్తూ ఉండదంతో కోతుల శబ్దం వినపడిందంటే ప్రజలు భయంతో వనికి పోతున్నారు. కోతుల దాడిలో ప్రతిరోజు ఏదో ఒక వీధిలో వ్యక్తి గాయపడ్డ సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల కోతుల దాడి వల్ల రెవిన్యూ లో కాంట్రాక్టు ఉద్యోగి మరణించిన సంగతి విధితమే. మున్సిపాలిటీ వారు సైతం కోతులను గతంలో పట్టించినప్పటికి వాటి సంఖ్య మాత్రం తగ్గడం లేదు. కోతులు ప్రజల ఇల్లే కాకుండా ప్రభుత్వ కార్యాలయాల లోపటికి కూడా వస్తు అధికారులను ఇబ్బందులు పెడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజలను కోతుల బెడద నుండి తప్పించడానికి తీసుకోవాల్సిన చర్యలు వెంటనే చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# వ్యర్థాల కుప్పగా చెరువు కట్ట

- అధికారుల నిర్లక్ష్యంతో రోగాల బారిన జనం - సర్పంచ్ ఎన్నికలు లేక పారిశుధ్యం కుంటుబాటు
- ప్రజాప్రతినిధుల లోపంతో అస్తవ్యస్తంగా గ్రామం - అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాగ్రహం

**సూర్య,వీణవంక**



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామ ప్రజలు పారిశుద్ధ్య సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొంత కాలంగా గ్రామంలోని చెరువు కట్టలు బహిరంగ వ్యర్థ పదార్థాల డంపింగ్ యార్డుగా మారాయి. ఈ వ్యర్థాల కారణంగా వస్తున్న దుర్వాసన, పందులు, వీధి కుక్కల బెడద వల్ల రైతులు, ప్రజలు, అటుగా ప్రయాణించే వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు.

- **చెరువు కట్ట పై చెత్తతో పెరిగిన రోగాలు...**

చెరువు కట్ట పై కొంతమంది అక్రమంగా గృహ వ్యర్థాలు, ఇతర చెత్తను వేయడం వల్ల ఈ ప్రాంతం అపరిశుభ్రంగా మారింది. దీంతో దోమల ఉత్పత్తి విపరీతంగా పెరిగిపోయి, గ్రామంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇటీవల గ్రామంలో కొంత మంది ఈ రోగాల బారిన పడి ఆస్పత్రుల్లో చేరి, వేల కొద్ది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- **అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాగ్రహం...**

వ్యర్థాల సమస్యను స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. నామమాత్రపు తనిఖీలతో సరిపెట్టి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం లేదని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడ చెత్త వేయవద్దని హెచ్చరిస్తూ ఒక ఫ్లెక్సీని కూడా ఏర్పాటు చేసినప్పటికి కొందరు అక్రమార్కులు ఆ ఫ్లెక్సీ పక్కనే మలమూత్రాలు విసర్జిస్తూ, వ్యర్థాలు వేయడం కొనసాగిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు.

- **ప్రజాప్రతినిధుల లేమి... పారిశుద్ధ్యానికి గ్రహణం...**

ప్రస్తుతం గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు లేకపోవడం, ప్రజాప్రతినిధుల వ్యవస్థ అందుబాటులో లేకపోవడంతో పారిశుద్ధ్యం పూర్తిగా కుంటుపడింది. సమస్యను పరిష్కరించే బాధ్యత తీసుకునేవారు కరువవడంతో గ్రామమంతా అస్తవ్యస్తంగా తయారైంది.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, చెరువు కట్టపై వ్యర్థాల డంపింగ్‌ను పూర్తిగా నిషేధించాలని, గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అక్రమంగా చెత్త వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వల్భాపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.




# అక్రమ ఇసుక రవాణాపై చర్య

**సూర్య, కరీంనగర్**



మానేరు నది నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ గట్టెపల్లి గ్రామానికి చెందిన గుండెటి దేవేందర్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు బొమ్మకల్ వద్ద పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపినట్లు రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. గతంలో అక్రమ రవాణా చేసి మళ్లీ ఇసుక తరలిస్తే, వారి ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కోర్టులో డిపాజిట్ చేస్తామని, అవసరమైతే పీడీ చట్టం కూడా నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ప్రమాదాలు నివారించండి

- ఎస్ఐ తిరుపతి

**సూర్య, వీణవంక**



వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల కొన్ని గ్రామాల్లో రైతులు తమ వరి పంటను రహదారుల పై ఆరబెట్టడం గమనించించడం జరిగిందని, రైతుల కష్టాన్ని, వారి శ్రమను గౌరవిస్తూ రైతు సోదరులు దేశానికి అన్నదాతలు కానీ రహదారులపై ధాన్యన్ని ఆరబెట్టడం వలన వాహనదారులు జారిపడడం, ప్రమాదాలు జరగడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఎస్ తిరుపతి హెచ్చరించారు. ఈ ప్రమాదాల్లో బాధితులు కూడా మన రైతు కుటుంబాల సభ్యులే అవుతున్నారని, ఇది ఆందోళనకరణమని, రహదారులు ప్రజా వినియోగానికి చెందినవని, వాటిపై వస్తువులు, పంట ధాన్యం ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగితే, అది భారతీయ న్యాయ సంహిత ప్రకారం శిక్షార్హం అవుతారని అన్నారు. అందువల్ల ప్రజలందరూ ముఖ్యంగా రైతు సోదరులు, తమ పంటలను రహదారుల పై కాకుండా గ్రామాల్లో ఉన్న ఖాళీ ప్రదేశాలలో ఆరబెట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణ భద్రత మన అందరి బాధ్యత అని, రహదారులను ప్రమాదరహితంగా ఉంచడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం ఉందని ఎస్ఐ కోరారు.

# "ఆపదలో" ఉన్న కుటుంబానికి "అన్ని తానై"

- ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం గోపాలరావు పేట్ గ్రామానికి చెందిన ఎనగందుల ప్రకాష్ దుబాయ్ లో గుండె పోటుతో మృతి చెందగా ఆదివారం స్వగ్రామానికి చేరింది. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి భౌతిక కాయానికి నివా ళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అంత్యక్రియలకు పదివేలు అందించారు.ప్రభుత్వం నుండి వచ్చే ఐదు లక్షల రూపాయలను ఆర్థిక సహాయం అందించి భవిష్యత్తులో కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆదు కుంటానని హామీ ఇచ్చారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్య క్షురాలు గ్రామ మాజీ సర్పంచ్ కర్ర సత్య ప్రసన్నారెడ్డి బీసీ సెల్ జిల్లా చైర్మ న్ పులి ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బొమ్మర వేణి తిరుపతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం ఎజెండాగా కాంగ్రెస్ సర్కార్ పాలన

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**

కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం ఎజెండాగా పని చేస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.ఆదివారం చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామ మాజీ ఉప సర్పంచ్, బిఆరెస్ కు చెందిన తమ్మడి అనిత శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు కుక్కల స్వప్న శ్రీనివాస్ తో పాటు పలువురు బిఆరెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.ఎమ్మెల్యే కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాటాడుతూ రానున్న రోజుల్లో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు.స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆదివాసి పల్లెల్లో దండారి సంబరం..

# గూడాల్లో గుస్సాడి పండుగ

**- గిరిజన గ్రామాలలో మొదలైన దండారి(దీవాలి)పండుగ. - గుస్సాడి నృత్యాలతో.. కోలాహలంగా గ్రామాలు**



**సూర్య, రాయికల్**

ఆదివాసీ గూడాల్లో అంగరంగ వైభవంగా దండిగా సాగే దండారి పండుగ సంబరం మొదలైంది.డప్పుచప్పుల దరువులు,గజ్జెల మోతలు,గుస్సాడీ నృత్యాలతో అడవి తల్లి మురిసి పోతుంది.దండారి అంటేనే ఆదివాసీ గూడేల్లో సంబరాల వేడుక.యేటా ఆదివాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే ఆరాధ్య దేవత 'ఏత్మాసార్ పేన్' పేరిట చేసే ప్రత్యేక పండుగతో దండారి పండుగ ప్రారంభమవుతుంది.దీపావళికి ముందు భోగి పండుగతో ప్రారంభమై,కొలబొడితో పండుగ ముగిస్తుంది.పక్షం రోజుల పాటు సాగే ఈ వేడుక తరతరాల సంప్రదాయాన్ని కొనసాగించే అద్భుత పండుగగా నిలుస్తోంది.అడవి తల్లి ఒడిలో అంగరంగవైభవంగా సాగే దండారి పండుగ ఆచారాలు ,వ్యవరాలు, సంస్కృతి,సంప్రదాయాలు,కట్టుబొట్టు రూపాలు వారి ఆచార వ్యవహారాలు.పక్షం రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతాయి.తెలంగాణ ప్రభుత్వం దండారిని ప్రత్యేక పండుగగా కూడా గుర్తించింది. దండారి పండుగ వేళ చేసే గుస్సాడీ నృత్యాలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును పొందాయి. ఈ పండుగలో ఆదివాసీల కట్టుబొట్టు ఎంత అద్భుతంగా ఉంటుందో,పండుగ వేళ చేపట్టే దీక్ష అంత అత్యంత కఠినంగా ఉంటుంది.

**- దండారి(దీవాలి) వేడుకల..ఆచార వ్యవహారాలు.**

ఉమ్మడి ఆదిలాబాద్,ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రాయికల్,సారంగాపూర్,మల్లాపూర్ మండలాలో దండారి వేడుకల్లో గుస్సాడీలదే కీలక పాత్ర.వారి వేశాదరణ ఆకట్టుకుంటుంది.నెత్తిపై నెమలి పింఛం,ఆ పింఛానికి ఇరు వైపులా దుప్పి కొమ్ములు,పింఛం మధ్యలో తలుక్కున మెరిసి అద్దం,భుజానికి జింక తోలు,నడుము,కాళ్లకు గల్లుగల్లున మోగే గజ్జెలు, మెడలో శివయ్య రుద్రాక్షమాల,ఒంటి నిండా బూడిద, ముఖానికి నల్లని రంగు,ఇలా విచిత్ర వేసాదారణతో కనిపించి వీరిని గురు అని,ఆదివాసీ దేవుని ప్రతిరూపమని పిలుస్తారు.ఆశ్వీయుజ పౌర్ణమి మరుసటి రోజు.. భోగి పండుగతో మాలధారణ వేసి.. పది రోజుల పాటు కఠిన దీక్షను తీసుకుంటారు గుస్సాడీలు. దీక్ష పూర్తయ్యే వరకు స్నానాలు ఆచారించకుండా , ఒంటిపై నీటి చుక్క కూడా పడకుండా.. కాళ్లకు చెప్పులు దరించకుండా.. చలిలో ఒంటిపై ఎలాంటి వస్త్రాన్ని కప్పుకోకుండా అర్ధ నగ్నంతోనే గడుపుతారు. నేల పైనే కూర్చోవడం, నేలపైనే నిద్రించడం గుస్సాడీల ఆచారం. గుస్సాడీల్లో పోరీలది మరింత ప్రాముఖ్యత. ఆడ వేషధారణలో ఉండే యువకులను ఆదివాసీలు పోరీలని పిలుస్తారు. ఏ ఊరికి వెళ్లినా.. ఏ ఇంటిని సందర్శించిన ఈ పోరీలు మంగళహారతులతో అష్ట, ఐశ్వర్యాలు కలగాలని, కుటుంబ సభ్యులందరికీ సుఖశాంతులు కలగాలనీ దీవిస్తారు.

**- దండారి పండుగా.. ఐకమత్యానికి వేదిక.**



దండారీ పండుగ అంటేనే ఐక్యమత్యానికి నిదర్శనం. ఈ పండుగ వేళ ఆదివాసీ గ్రామాల గిరిజనం ఒక ఊరు నుండి మరో ఊరికి విడిదికి వెళ్లడం ఆనవాయితీ. మారు మూల గిరిజన గ్రామాల గిరిజనం దండారి పండుగ వేళ ఓ గ్రామం నుండి దండారి బృందంతో మరో గ్రామానికి బయలు దేరి వెళుతారు. అలా చేయడం ద్వారా రెండు గ్రామాల మధ్య సత్సంబంధాలు , భాందవ్యాలు పెరుగుతాయని చెప్తారు ఆదివాసీ పటేళ్లు. ఇలా విడిదికి వెళ్లే దండారీ బృందం కాలినడకనే ఎంచుకుంటారు.అందులోను రాత్రి పూట మాత్రమే వెళ్లడం వారి ఆచారం. రాత్రంత నృత్యాలు చేస్తూ, రేలారేలా ఆటపాటలతో,గోండి హాస్యపు నాటికలు ప్రదర్శించి ప్రేక్షకులకు వినోదాన్ని అందిస్తారు ఈ గుస్సాడీలు. తెల్లవారగానే కాలకృత్యాలు తీర్చుకుని మాన్‌కోలాతో నృత్య ప్రదర్శనలు చేసి సాయంత్రం సార్‌కోలాతో ముగిస్తారు.ఈ సందర్భంగా వచ్చిన అథితులకు ఘన స్వాగతం పలికి,ప్రత్యేక విందును ఏర్పాటు చేసి అతిధులకు వీడ్కోలు పలుకుతారు ఆదివాసీలు.అలా తమ గూడానికి వచ్చిన గుస్సాడీలతో ఆత్మీయ బంధం ఏర్పడి,రెండు గూడాల మధ్య స్నేహబందం మరింత బలపడి తరతరాలుగా కొనసాగిస్తున్న సంస్కృతీ సంప్రదాయల పరిరక్షణకు తోడ్పడుతుందనేది వారి భావన. దండారి పండుగ వేళ ఆదివాసీలు కొలిచే ఆరాధ్య దేవత పద్మల్‌పురికాకో.ఈ పండుగలో ఏత్మాసార్ పేన్ పేరిట నాల్గు సగ(గోత్రం)లలో ఉత్సవాలు జరుపుకుంటారు.గిరిజనులు నాల్గు సగలవారు అంటే గుమ్మేల,5 సగల వారు అంటే ఫర్ర, 6 సగల వారు అంటే కోడల్, 7 సగల వారు అంటే తపల్ పేరిట ఈ ఉత్సవాలు కొనసాగుతాయి.ఈ దండారి వేడుకల్లో భేటికోలా, మాన్‌కోలా, సదర్‌కోలా, కోడల్‌కోలా, సార్‌కోలా, కలివల్‌కోలా అనే నృత్యాలు చేయడం ఆదివాసీలకే సొంతం.పేర్లు ఎంత వైవిధ్యం గా ఉన్నాయో వారి ఆటపాటలు కూడా అంతే వైవిద్యం గా సాగుతాయి. చచోయ్ ఇట్ కోలారా.. దేనే దేనారా..రేలా.. రేలా.. లాంటి ఆట పాటల నడుమ పద్మల్‌పురి కాకో ఆలయం వేదికగా దండారి ఉత్సవాలు అట్టహాసంగా కొనసాగుతాయి.ఆలయం వద్ద ప్రత్యేక పూజల అనంతరం గుస్సాడి నృత్యాలు ప్రారంభించి, దీపావళి వరకు తమ తమ గూడేల్లో జరిగే ఉత్సవాల్లో పాల్గొంటారు. దీపావళి రెండు రోజుల తరువాత కొలబొడితో ఈ దండారి వేడుకలు ముగిస్తాయి. తమ కార్యక్రమాలు, అతిథుల రాకపోకలు పూర్తి కాగానే గ్రామంలోని దండారి బృందం ఇంటింటికీ వెళ్లి దర్శనం ఇస్తారు. దీంతో ఇంటి గృహిణి ఓ పల్లెంలో ధాన్యాలు, తోచిన నగదు ఉంచిన హారతిని వారికి అందిస్తారు. దానిని వారు సంతోషంగా స్వీకరించి ఇంట్లో అందరూ బాగుండాలని,పాడిపంటలు సమృద్ధిగా పెంపొందాలని పాటలు పాడుతూ హారతి పూజ ఇస్తారు. ఇలా అన్ని ఇండ్లు పూర్తి కాగానే,కొలబొడి నిర్వహించి కార్యక్రమాన్ని ముగిస్తారు.ఇలా ఆదివాసీల పండగ అంగరంగ వైభవంగా పల్లె సంస్కృతి ప్రతిబింబించేలా ప్రతి ఆదివాసి గ్రామంలో దండారి పండుగా ఘనంగా జరుగుతుంది.



# కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల బరిలో బీజేపీ ప్యానల్?

**- పోటీకి దింపాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ఒత్తిడి తెస్తున్న బీజేపీ శ్రేణులు**
**- బాస సత్యనారాయణ ఛాంబర్ లో బీజేపీ జిల్లా నేతల సమావేశం**
**- రేపో ఎల్లుండో తుది నిర్ణయం తీసుకోనున్న బండి సంజయ్**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. రేపటి నుండి నామినేషన్ల పర్వం మొదలు కానుంది. నవంబర్ 1న ఎన్నికలు జరగబోతున్నాయి. కాంగ్రెస్ తరపున ప్యానెల్ ను నిలబెట్టేందుకు ఆ పార్టీ సిద్ధం కావడంతో భారతీయ జనతా పార్టీ సైతం ప్యానల్ ను బరిలోకి దింపాలని ఆ పార్టీ శ్రేణుల నుండి ఒత్తిళ్లు వస్తున్నాయి. ఈ మేరకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై ఆయ శ్రేణులు ఒత్తిడి తెస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా ముఖ్య నేతలు ఈరోజు పార్టీ మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ నివాసంలో సమావేశమై అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో ప్యానెల్ ను బరిలో దింపే అంశంపై సుధీర్ఘంగా చర్చించారు. గంగాడి క్రిష్ణారెడ్డి, బాస సత్యనారాయణతోపాటు మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, వాసాల రమేశ్, కోమాల ఆంజనేయులు, ఓదెలు, బోయినిపల్లి ప్రవీణ్ రావు. కన్నె క్రిష్ణ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల్లో బీజేపీ పక్షాన ఇండిపెండెంట్ ప్యానెల్ ను బరిలో దించేతేనే బాగుంటుందనే అభిప్రాయాన్ని మెజారిటీ నేతలు వ్యక్తం చేశారు. ఈ విషయంలో బండి సంజయ్ పట్ల అర్బన్ బ్యాంక్ ఓటర్లకు సానుకూలత ఉందని, ఎన్నికల్లో ప్యానెల్ గెలుపుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.వాస్తవానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాల్లోకి వచ్చాక తొలిసారి ప్రజాప్రతినిధిగా చేపట్టిన పదవి కరీంనగర్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ మాత్రమే. అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా ఉన్న సమయంలోనే కరీంనగర్ కోఆపరేటివ్ బ్యాంకు సహా పలు బ్యాంకులను నష్టాల సాకుతో మూసివేసేందుకు రిజర్వ్ బ్యాంక్ చర్యలు చేపట్టింది. ఆ సమయంలో బ్యాంకు ఛైర్మన్ గా ఉన్న డి.శంకర్ తో కలిసి డైరెక్టర్ బండి సంజయ్ అర్బన్ బ్యాంకును కాపాడటంలో కీలక పాత్ర పోషించారు. రుణాల రికవరీలో ముందంజలో నిలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా బ్యాంకు సేవలు కొనసాగించడంలో కీలక పాత్ర పోషించారు. అర్హులైన వారందరికీ రుణాలు వచ్చేలా చేశారు. సంజయ్ డైరెక్టర్ గా ఉన్న సమయంలోనే అత్యధికంగా అర్బన్ బ్యాంకు సభ్యత్వం ఇప్పించారు. ప్రస్తుతం కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో 9,600 మంది ఓటర్లున్నారు. వీరిలో అత్యధిక మంది ఓటర్ల బండి సంజయ్ పట్ల అభిమానం ఉన్నవారేనని అర్బన్ బ్యాంకు ఓటర్లు చెబుతున్నారు. అర్బన్ బ్యాంకు లో అవినీతి, అక్రమాలు తగ్గాలంటే బీజేపీ పక్షాన ప్యానెల్ ను బరిలోకి దింపాలని కోరుతున్నారు. ఈ మేరకు బండి సంజయ్ కు, బీజేపీ నాయకులకు ఫోన్లు చేసి ఒత్తిళ్లు తెస్తున్నారు. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని జిల్లా బీజేపీ నాయకులు ఈరోజు సమావేశమై పోటీ చేసే అంశంపై చర్చించారు. బీజేపీ శ్రేణులు, అర్బన్ బ్యాంకు ఓటర్ల మనోభావాలను సైతం కేంద్ర మంత్రి బండి సంజయ్ ద్రుష్టికి తీసుకెళ్లారు. బీజేపీ పక్షాన ప్యానెల్ ను బరిలో దింపాలనే భావనను వారు వ్యక్తం చేసినట్లు తెలిసింది. అయితే ఈ విషయంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. రేపు లేదా ఎల్లుండి ఈ విషయంపై తుది నిర్ణయం ప్రకటించే అవకాశాలున్నాయి.

# అంబేద్కర్ స్మరణం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గస భ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘము జాతీయ ఉపాధ్యక్షులు మగ్గిడి నర్సయ్య పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్క రణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆది వారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మగ్గిడి నర్సయ్య ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. కులాలు, కులతత్వం అంతరించే వరకు అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం కాపాడబడి అమల్లో ఉండాలని ఆకాంక్షించారు. మన దేశంలో గత దశాబ్ద కాలంగా తీవ్ర స్థాయిలో పెరిగిపోయిన కులతత్వం విధానాల నేపథ్యంలో బలహీన వర్గాలు కేవలం అంబేద్కరిజం ద్వారా మాత్రమే గుర్తింపు పొందుతామని స్పష్టం చేశారు. కేబినెట్ మంత్రి అయినా ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్, ఇండియన్ పోలీస్ సర్వీస్ లో ఉన్న మన గుర్తింపు అంబేద్కర్ వాదం మాత్రమే అన్నారు. గొప్ప కార్యక్రమం అతిథి గా ఆహ్వానించిన నిర్వాహకులు నల్ల శ్యామ్ కి అభినందనలు తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది నకుమల్ల లక్ష్మీనారా యణ మాట్లాడుతూ కులాల పునాదుల నిర్మాణమైన భారత సమాజంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లేకుంటే సనాతన ధర్మం ముసుగులో బానిసత్వం అధికారికంగా అమలు చేయాలనీ మతతత్వవాదులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ లు సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్నారు. వీరికి రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే స్వేచ్ఛా, స్వతంత్రం పొందుతున్నారు. రాజ్యాంగం మారిస్తే పురాతన రోజులు త్వరలోనే



ఎదురుకొంటామని అందుకే బడుగు బలహీన వర్గాలు ఐక్యంగా ఉండాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబెడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నకుమల్ల లక్ష్మీనారాయణ, మద్దెల నారాయణ, ఆల్ ఇండియా అంబేద్కర యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కారంగుల వసంతరావు, ఉద్యోగుల ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘం అధ్యక్షులు కాయితి శ్రీనివాస్, తెలంగాణ శక్తి ఎడిటర్ అనంతుల కాంతారావు, అడ్వకేట్ ఉమా మహేష్, బోనాల రత్నయ్య, బోన్కంటి రవి, ప్రజెంట్ లక్ష్మీనారాయ ణ, దాసరి లచ్చయ్య, కంటే అంజయ్య, శాంత య్య, సంకె మహేష్, నల్ల సురేష్, పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రచారం ముగింపు

**- కాంగ్రెస్ నేతలు స్వగ్రామానికి రాక**

**సూర్య, వీణవంక**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం చురుకుగా ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ స్వగ్రామం వల్భాపూర్‌కు తిరిగి వచ్చారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వారిలో వల్భాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలవల సదాశివ రెడ్డి, ఉప సర్పంచ్ కాసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిటిసి జీడి దేవేందర్, వీణవంక మండల సోషల్ మీడియా ఇంచార్జి బావు రాకేష్ యాదవ్, తాళ్లపల్లి సురేష్, అందే కుమార్, అబ్బరావేనా శ్రీకాంత్ తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్థులు

**సూర్య మల్యాల**



మల్యాల మండలం తాటిపల్లి గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు రేవంతి సిహెచ్ సంజన రాణవి జాస్మిక సంజన రాష్ట్రస్థాయి ఖో.ఖో. పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మానస పి టి తెలి పారు ఆదివారం జరిగిన కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా ఖో.ఖో. పోటీల్లో ప్రతిభ సాధించారు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు విద్యార్థులను పాఠశాలఉపాధ్యాయులు అభినం దించారు

# గుండె పోటుతో మృతి చెందిన మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**- రాష్ట్ర అధ్యక్షుడు తొడెటి బాబు**

**సూర్య కోరుట్ల టౌన్**



ఈమధ్యనే గుండె పోటుతో మృతి చెం దిన మెకానిక్ సిరికొండ బాలరాజు కుటుంబానికి కోరుట్ల మెకానిక్ సంఘం, తెలంగాణ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ పక్షాన డెబ్బై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఆల్ టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు తొడేటి బాబు మాట్లాడు తూ మెకానిక్ ల కష్టాలు నిరంతరం ఆయిల్ గ్రీస్ పెట్రోల్ పొగ వలన అనారోగ్యం పాలై అనేక మంది మెకానిక్ లు అర్థాంతరంగా చనిపోతున్నా రని వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తమ వెల్ఫేర్ సొసై టీ నుండి ఎంత చేసిన తక్కువే అని అందరం కలిసి డెబ్బై వేల రూపాయలు బాలరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఇకనై నా రాష్ట్ర ప్రభుత్వం మెకానిక్ లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని, చనిపోయిన మెకానిక్ కుటుంబానికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం, పిల్లల చదువులు లకు ప్రభుత్వం తోడ్పాటు అందించా లని బాబు కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాసం రాంప్రసాద్, కోరుట్ల గౌరవ అధ్యక్షుడు అడేపు శంకర్,పొలాస నరేష్, రాష్ట్ర కార్యదర్శి ఎం డి ముజమ్మిల్, సాబిర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కటుకం గోవర్ధన్, అల్లే రమేష్,వడ్లకొండ రమేష్, మండలోజి అంజయ్య, ఆర్మూర్ రాజగోపాల్ పాల్గొన్నారు.

# యువత ఉన్నత చదువులతో పాటు క్రీడలలో కూడా రాణించాలి

**- ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం**

**- క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలకేంద్రంలోని క్రీడ మైదానం లో కీ.శే మేన్నేని ప్రేమలత - కీ.శే మురళీధర్ రావు స్మారకార్థం కేపీఎల్-2 క్రికెట్ టోర్నమెంట్లో విజేతలు గా నిలిచిన జట్లకు బహుమతులను అందజేసి అన్ని రంగాలలో యువత ముందు వుండి దేశానికి దిక్సూచిగా మారాలని కోరిన చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం ఈ కార్యక్రమం లో స్పాన్సర్ అయిన సింగిల్ విండో చైర్మన్ మెన్నేని రాజానర్సింగరావు, నాయకులు,ఆర్గనైజేషన్ సభ్యులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

**- సేవాభావానికి ముందుంటాం**

**- కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి**

**సూర్య కోరుట్ల టౌన్.**




సేవాభావానికి ముందుంటాం, ప్రజా రోగ్య పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తామ ని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. కోరుట్ల పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తంలో చక్కెర పరీక్షల ఉచిత శిబిరాన్ని నిర్వహించారు. దీపావళి పండుగ పురస్కరించుకుని కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో Thyrocare వారి సహకారంతో, అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో రెండు రోజులు ఉచితంగా రక్తంలో చక్కెర పరీక్షల శిబిరం నిర్వహించి132 మంది నుండి రక్త నమూనాలను పరీక్షించారు."ఇలాంటి ఆరోగ్య శిబిరాలు ప్రజలకు అత్యంత ఉపయోగకరంగా ఉంటాయని వక్తలు పేర్కొన్నారు.పండుగలు ఆనందం కోసమే ఆరోగ్యాన్ని కాపాడుకునే సమయ మని గుర్తు చేస్తాయి" అని అభిప్రాయపడ్డారు."సేవే లక్ష్యం అన్న సిద్ధాంతం తో లయన్స్ క్లబ్ ఎప్పుడూ ముందుండి పనిచేస్తుందన్నారు.ప్రజారోగ్యంపై దృష్టి పెట్టేలా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాము" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ విజయానికి సంపూర్ణంగా సహకరించిన Thyrocare ప్రతిని ధులు,అరుణోదయ డిగ్రీ కళాశాల యాజమాన్యం,సమన్వయం చేసిన లయన్స్ క్లబ్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయడంలేదు

**- సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముజాహిద్**

**సూర్య కోరుట్ల టౌన్**



పట్టణంలోని అన్ని ట్రాఫిక్ సిగ్నల్స్ గత కొన్ని నెలలుగా పనిచేయడం లేదు. దీంతో రోడ్లపై వాహనాలు గుర్తు పట్టడం ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడడం సాధారణం అయిం ది.స్థానికులు వాహన ప్రయాణంలో తీవ్ర అసౌకర్యలను, ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు.సమాజ్ వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ముజాహిద్ ఈ పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధి కారులు ఈ సమస్యను గమనించకుండా నెలలుగా నిర్లక్ష్యం చేస్తున్నారు. రోడ్లలో ట్రాఫిక్ నియంత్రణలేమీ లేకపోవడం ప్రజలకు పెద్ద ఇబ్బందిని కలిగిస్తోంది.సిగ్నల్స్‌ను తక్షణమే పునఃప్రారంభించి ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేయాలి అని పేర్కొన్నారు.మొహమ్మద్ ముజాహిద్ మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజల భద్రత, సౌకర్యం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# బావిలో శవమై కనిపించిన మట్టేల తిరుపతి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని మట్టల తిరుపతి గత నెల 29న సద్దుల బతుకమ్మ రోజు ఇంటి నుండి బయటకు వెళ్ళిపోగా కుటుంబ సభ్యులు చందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయరా పోలీసులు అటు కుటుంబ సభ్యులు తిరుపతి ఆచూకీ కొరకు జోగాపూర్ గ్రామానికి చుట్టుపక్క గ్రామాలలో వెతికిన ఆచూకీ దొరకలేదు ఆదివారం రోజున కిష్టంపేట గ్రామంలోని ఓ వ్యవసాయ బావిలో పడి మృతి చెందగా అటువైపు వెళ్లిన వారికి దుర్వాసన రావడంతో బావిలో చూడగా తిరుపతి శివ మై కనిపించినట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కృతదేహాన్ని బయటకు తీసే ప్రయత్నం చేసినప్పటికీ రాత్రి కావడంతో బావి చుట్టూ చెట్లపొదలు ఉండడంతో తెల్లవారితే గాని శవాన్ని బయటకు తీయరాదని గ్రామస్తుల అభ్యర్థన మేరకు మృతదేహాన్ని బయటకు తీసే కార్యక్రమం నేడు చేపడుతామని పోలీసులు తెలిపారు. తిరుపతి మృతికి గల వివరాలు తెలియాల్సి ఉంది.

# వయోధికుల కమిషన్ ఏర్పాటు చేయాలి

**- టాస్కా రాష్ట్ర అధ్యక్షులు నర్సింహా రావు**

**సూర్య జగిత్యాల అర్బన్**




తెలంగాణ రాష్టం లో వయోధికుల కోసం కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. శనివారం టాస్కా 10వ రాష్ట్ర సర్వ సభ్య ప్రతినిధుల మండలి సమావేశం హైదరాబాద్ మౌలాలి జవహార్ నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశం లో పి. నర్సింహా రావు మాట్లాడుతూ వయోదికుల హెల్ప్ లైన్ ప్రభుత్వమే నిర్వహించాల న్నారు. రాష్ట్ర కార్య నిర్వహక కమిటీ ఎన్నిక ఫలితాలు ప్రకటించి ఎన్నికయిన వారిని సన్మానించారు. జగిత్యాల జిల్లా నుంచి రాష్ట్ర కార్యదర్శి గా మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్, రాష్ట్ర ఉపాధ్యక్షు లు గా పి. సి. హన్మంత్ రెడ్డి లు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్ర మం లో జిల్లా నుంచి టాస్కా జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి విశ్వ నాతం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం. డీ. యాకూబ్,జగిత్యాల పట్టణ అధ్యక్షులు మానాల కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేసేంతవరకు పోరాటము ఆగదు

**- బీసీ సంఘాల నాయకులు**

**సూర్య జమ్మికుంట**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేసేంతవరకు పోరాటము ఆగదని బీసీ ఉద్యోగస్తుల సంఘము రాష్ట్ర అధ్యక్షుడు దబ్బేట రవీందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన జమ్మికుంట బంద్ స్వచ్ఛందంగా, సంపూర్ణంగా జరిగిందని వారు తెలిపారు. ఈ బందుకు సహకరించిన వ్యాపార, వాణిజ్య సంస్థల, ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు, పట్టణ, మండల ప్రజలకు, కాంగ్రెస్, బిజెపి, సీపీఎం, సిపిఐ ,ఎస్సీ కుల సంఘ నాయకులకు, సహకరించిన ఇతర సంఘాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ ను అసెంబ్లీలో అన్ని పార్టీల మద్దతుతో తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ కు పంపించడం చాలా సంతోషం అన్నారు. సుప్రీంకోర్టుకు అగ్రకులాలకు చెందిన ఒక వ్యక్తి బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వరాదని పిటిషన్ వేయడంతో కోర్టు కొట్టి వేయడం బాధాకరమన్నారు. అయితే అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ కు మద్దతు ఇస్తున్నందున, కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీ నాయకులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వాన్ని మోడీని ఒప్పించి పార్లమెంటులో బిల్లు పాస్ అయ్యే విధంగా చూడాలని కోరారు. లేనియెడల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ పోరాటాన్ని ఇంకా ఉధృతం చేస్తామని వారు తెలిపారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలతో సహా అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ కు మద్దతు ఇస్తున్నామని ప్రకటించారన్నారు. మరి ఈ పోరాటము ఏ పార్టీ పైన చేస్తున్నారని కొంతమంది మేధావులు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని వారు తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు 19 శాతం, బీసీలకు 50 శాతము మొత్తము 69 శాతం రిజర్వేషన్ అమలు జరుగుతుందన్నారు. అవసరమైతే ఆ రాష్ట్రంలో రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తున్నారో ప్రత్యేకమైన కమిటీ వేసి ,దానిపై అధ్యయనం చేసి, తెలంగాణ రాష్ట్రంలో తప్పకుండా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సమ్మెటసదానందం, దాసరి రామ్మూర్తి గౌడ్,ధర్మల శంకర్ ,రావుల తిరుపతి,గండి రంజిత్ కుమార్, కైలాసకోటి సమ్మయ్య,రా చమల్ల రవి, బూరుగుపల్లి రాము, పసునూటిమల్లికార్జున్, బూరుగుపల్లినాగరాజు,షనగొండ శ్రీనివాస్, రావుల రాజేందర్, రావుల అంజి పాల్గొన్నారు.

# టపాసుల విషయంలో జాగ్రత్త

**- వీణవంక ఎస్ఐ హెచ్చరిక**

**సూర్య, వీణవంక**



వీణవంక మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ, టపాసుల విషయంలో జాగ్రత్తలు వహించాలని ఎస్ఐ ఆవుల తిరుపతి ప్రజలకు పలు ముఖ్య సూచనలు చేశారు. టపాసులు (ఫైర్ క్రాకర్స్) విక్రయించేవారు తప్పనిసరిగా సంబంధిత శాఖల నుండి అనుమతి పొంది, భద్రతా ప్రమాణాలను పాటిస్తూ సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు టపాసులు కాల్చే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని కోరారు. తల్లిదండ్రులు, పెద్దల సమక్షంలోనే టపాసులు కాల్చేలా చూసుకోవాలని, ప్రజలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జాగ్రత్తలు వహించి, దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఎస్ఐ తిరుపతి కోరారు.

## "శ్రీ ప్రగతి "పాఠశాలను సందర్శించిన "జర్మనీ ప్రతినిధులు"

**- సైన్స్ ఫెయిర్ వల్ల అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు**

**- జర్మనీ ప్రతినిధులు**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాల్ రావు పేట లోని శ్రీ ప్రగతి పాఠశాలను జర్మనీ ప్రతినిధులు ఆదివారం సందర్శి ంచారు.జర్మనీలోని బోన్ విశ్వవిద్యాల యంలోని కార్డియాక్ ఇమేజింగ్ విభాగం నుండి సీనియర్ సైంటిస్ట్ & మాలిక్యులర్ బయాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ వెరీనా హెూయర్ డాక్టర్ అజయ్ పెద్ది సందర్శించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన జర్మనీ బృందం ప్రతినిధులకు యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యా ర్థులు పూల మాలలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. పాఠశాలకు విచ్చేసిన బృందం ప్రతినిధులు విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను ఆసక్తిగా తిలకిం చి విద్యార్థులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం ఉత్తమ విద్యార్థులకు అతిథులు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం బృందం ప్రతినిధులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంతర్జాతీయ సందర్శన వల్ల విద్యార్థులలో అవగాహన తో పాటు ప్రేరణను అందించ డం వల్ల వారు అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని అన్నారు. విద్యార్థి అనుకున్న లక్ష్యాన్నిసాధించడానికి విద్యార్థులు అంకితభావంతో చదువు కోవడానికి ఇలాంటి వేదికలు ఉపయోగపడుతాయి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ ప్రిన్సిపాల్ మునిందర్ రెడ్డి ఇంచార్జెస్ బి.వి రమణ మనస్విని ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వగ్రామం చేరిన గల్ఫ్ కార్మికుని మృతదేహం

**- దుబాయి ఎల్లాల సేవా సమితి సహకారంతో. చొరవ చూపిన మాజీ ఎమ్మెల్యే సుంకేరవిశంకర్**

**సూర్య రామడుగు**



గల్ఫ్ కార్మికుని మృతదేహాన్ని తెప్పించడం లో దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవాసమితి ఎప్పుడు ముందుంటుంది.కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండి గోపాలరావుపేట కు చెందిన ఎనగందల ప్రకాష్ అజ్మాన్ (దుబాయి) లో గుండెపోటుతో మృతి చెందారు. మృతి చెందిన సమాచారాన్ని కుటుంబ సభ్యులు గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మణెమ్మ భర్త పూడూరి మల్లేశంకు తెలిపారు. ఈ సమాచారాన్ని దుబాయ్ ఎల్లాల శీనన్న సేవా సమితి అధ్యక్షులుచిలుముల రమేష్ నేరువట్ల బాబు స్వామికి అందించారు. వెంటనే దుబాయ్ లో ఉంటున్న దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవాసమితి అధ్యక్షులు రవి దేవిడ్లకు తెలపడంతో స్పందించి కొంత కాలంగా మృతుడు కల్లివెల్లిలో అజ్మన్ ప్రాంతంలోకార్మికులుగా పనిచేస్తున్న ప్రాంతానికి వెళ్లారు.ఈ మృతదేహం పంపడంలో ఆర్థికఖర్చుతో కూడుకున్న పని కావడంతో ఎంబసీ సిబ్బందితో అజ్మన్ ఇండియన్ అసోసియేషన్ వారితో మాట్లాడి కావలసిన ధ్రువపత్రాలు సంపాదించి మృతుని కుటుంబానికి ఎలాంటి డబ్బులు తీసుకోకుండా ఇండియాకు మృతదేహాన్ని పంపించారు. కనిపించడంలోచొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ ప్రత్యేకమైనచొరవ తీసుకొని ఎంబసీ అధికారులతో మాట్లాడారు.మృతుని బంధువు రేణికుంట శ్రవణ్ కుమార్ గ్రామానికి చెందిన యువకులు మల్లేశం అశోక్ శంకర్ మహేష్ రవి సతీష్ దుబాయి నుంచి వచ్చిన శవ శవపేటికను హైదరాబాద్ ఏర్ కార్గో లో తీసుకుని స్వగ్రామం చేరారు. మన తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి సమన్వయంతోజిఏడి ఎన్నారై సెక్షన్ ఆఫీసర్ కంచర్ల శ్రీనివాస రెడ్డి ఉచిత అంబులెన్సు, ప్రోటోకాల్ సహకారానికి ఏర్పాట్లు చేశారు. జిఏడి ఎన్నారై సెక్షన్ ఆఫీసర్ కంచర్ల శ్రీనివాస రెడ్డిఅంబులెన్స్ కు చిట్టిబాబు ఎంబసీ సిబ్బందిసహకరించారు.

# పుట్ట మధు పరామర్శ

**సూర్య,మంథని రూరల్**



మంథని మండలంలోని గోపాల్ పూర్ గ్రామానికి చెందిన దాసరి లింగయ్య ఇటివల అనారోగ్యంతో మృతి చెందగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం వారి చిత్రపటానికి పూలు వేసి నివాళు అర్పించారు.అనంతరం పుట్ట మధు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పీటీసీ తగరం సుమలత,శంకర్ లాల్,మాజీ సర్పంచ్ లు కెక్కెర్ల సునీత, కనవేని శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల లక్ష్మయ్య, మామిడి దేవేందర్,కటుకు రాజయ్య, సమ్మయ్య,చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.

# భీమా చేయండి మీ కుటుంబానికి ధీమాగా ఉండండి

**- మానకొండూర్ సీఐ, బొలిమల్ల సంజీవ్**

**సూర్య - మానకొండూర్**




ప్రతి ఒక్కరూ జీవిత భీమా చేసి మీ కుటుంబానికి ధీమాగా ఉండాలని మానకొండూర్ సీఐ బొలిమల్ల సంజీవ్ సూచించారు. మండలంలోని గంగిపల్లి గ్రామంలో జమ్మికుంట శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ ద్వారా మంజూరు అయిన రూ.8,56,189 లక్షల విలువ గల చెక్కును ఆదివారం బాధిత కుటుంబానికి సీఐ సంజీవ్,ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా సీఐ సంజీవ్, జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ బాలసాని సతీష్ లు మాట్లాడుతూ కరీంనగర్ కు చెందిన బాలసాని రాము నగరంలోని లక్ష్మినగర్ లో అద్దె ఇంట్లో నివాసం ఉంటూ జమ్మికుంట శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏఐపి పాలసీ 15 సంవత్సరాలకు తీసుకున్నారని తెలిపారు.ఒక్కో సంవత్సరానికి రూ.16,352 విలువ గల పాలసీని చేశారు.పాలసీ తీసుకున్నాక దురదృష్టవశాత్తు ఆరు నెలల్లో రాము మరణించడం జరిగిందన్నారు.నామిని అయిన రాము భార్య బాలసాని లతశ్రీకి రూ.4,78,189 బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని చెప్పారు.అంతే కాకుండా ప్రతి నెల నామిని లతశ్రీకి రూ.2,250 పెన్షన్ రూపంలో 168 నెలల పాటు అంటే 14 సంవత్సరాలు రూ.3,78,000 పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు.నామినికి వచ్చిన మొత్తం రూ.8,56,189 ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రతి వ్యక్తి తన కుటుంబ ఆర్థిక స్థోమతకి తగినంత భీమా ఉండాలని,భీమా చేస్తే కుటుంబానికి ధీమా ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో గంగిపల్లి ప్రజాప్రతినిధులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,రంగు భాస్కరా చారి,మాశం సాగర్,పంజాల శ్రీనివాస్ గౌడ్,రెడ్డి సంపత్ రెడ్డి,బొడ్డు రాకేష్ యాదవ్,రావుల శ్రీనివాస్ గౌడ్,వాల అంజుత్ రావు,ఉయ్యాల పర్శరాములు గౌడ్,జమ్మికుంట బ్రాంచ్ ఏబిడిఎం బొడ్డు అనిల్,డిఓలు కోడూరి వేణుగోపాల్,గట్టు శ్రీధర్,గాజుల తిరుపతి,సేల్స్ ఆఫీసర్స్ కీసరి సదానంద్ ముదిరాజ్,అరిగె సదానందం, గాలిపెల్లి అంజి,చిలువేరి కుమారస్వామి,బండి కుమార్,పుదరి మహేష్, రంగు సంపత్ గౌడ్,గ్రామస్తులు,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్స్ పాల్గొన్నారు.

# సిఐఈఆర్ ద్వారా పోయిన ఫోన్ అప్పగింత

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్‌కు చెందిన పిట్టల కుమార్‌కుగత ఆరు నెలల క్రితం పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను కనుగొని ఎల్ఎండి కాలనీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తిరిగి అందజేశారు.ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే సిఐఈఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సబ్ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ గౌడ్ సూచించారు.

# నిరుపేద కుటుంబానికి వాట్సాప్ గ్రూప్ చేయూత

**- మృతుడి కుటుంబానికి వాట్సాప్ గ్రూపు ద్వారా రూ. 21వేలు అందజేత**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన తుమ్మల రమేష్ మేజర్ గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ (వాటర్ మెన్) గా పనిచేస్తుండేవాడు. ఇటీవల వెంకటాద్రి చెరువులో మంచి నీళ్ళ బావి దగ్గరికి మోటార్ బిగియ డానికి వెళుతున్న క్రమంలో ప్రమా దవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. ఆ నిరుపేద కుటుంబానికి" ప్రజాహితం -మా అభిమతం "వాట్సాప్ గ్రూప్ ఆర్థిక సహాయం అందజేసి ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. వాట్సాప్ గ్రూప్ సభ్యుల దాతల సహకారంతో అందించిన రూ. 21వెలను తక్షణ సాయంగా మృతుడి కుటుంబానికి అందజేశారు. మన వాట్సాప్ గ్రూప్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆదర్శంగా నిలవాలని గ్రూప్ నిర్వాహకులు పార్థసారథి శర్మ కోరారు. మృతుడు రమేష్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని మృతుడి కుమారుడికి గ్రామపంచాయతీలో ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వాట్సాప్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# దీపావళి జాగ్రత్తగా జరుపుకోవాలి...

## - ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి - సురక్షిత దీపావళిపై మార్గదర్శకం

**సూర్య, వేములవాడ**

వేములవాడ ప్రజలకు, పోలీసు సిబ్బందికి అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి సురక్షితంగా, ప్రశాంతంగా, ప్రమాదరహితంగా జరుపుకునేందుకు అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆదివారం ఆధ్వర్యంలో వేములవాడ పోలీస్ విభాగం ప్రత్యేక భద్రతా మార్గదర్శకాలు జారీ చేసింది. అగ్నిప్రమాదాలు, గాయాలు, శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలు బాధ్యతాయుతంగా పండుగను జరుపుకోవాలని సూచించారు.

**- బాణసంచా భద్రతా సూచనలు**

లైసెన్స్ పొందిన విక్రేతల వద్ద నుంచే పటాకులు కొనుగోలు చేయాలి.బహిరంగ ప్రదేశాలలో మాత్రమే పటాకులు కాల్చాలి. మండే పదార్థాలకు దూరంగా ఉండాలి. సింథటిక్ దుస్తుల కంటే కాటన్ దుస్తులు ధరించాలి. పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పటాకులు కాల్చాలి. నీరు, ఇసుక లేదా అగ్నిమాపక యంత్రం సమీపంలో ఉంచాలి. 'డడ్' క్రాకర్లను తిరిగి వెలిగించరాదుబీ 15-20 నిమిషాల తరువాత నీటిలో నానబెట్టాలి. ఇళ్లలో, టెర్రస్‌లపై లేదా మూసివేసిన ప్రదేశాలలో పటాకులు పేల్చరాదు.మనుషులపై లేదా జంతువులపై పటాకులు విసరరాదు.



**- దీపాలు లైటింగ్ భద్రత**

దీపాలు, కొవ్వొత్తులను స్థిరమైన, మండని ఉపరితలాలపై ఉంచాలి. కర్టెన్లు, కాగితపు అలంకరణలు, విద్యుత్ వైర్లకు దూరంగా ఉంచాలి. వెలిగించిన దీపాలను పర్యవేక్షణ లేకుండా వదిలిపెట్టరాదు. నాణ్యత కలిగిన విద్యుత్ లైట్లు మాత్రమే వాడాలి. సాకెట్లను ఓవర్‌లోడ్ చేయరాదు.

**- శబ్దం, పర్యావరణ పరిరక్షణ**

సుప్రీంకోర్టు ఆదేశించిన సమయ పరిమితులను పాటించాలి. ఆసుపత్రులు, విద్యాసంస్థల సమీపంలో పటాకులు పేల్చరాదు.పర్యావరణహిత గ్రీన్ క్రాకర్లు వాడటానికి ప్రజలను ప్రోత్సహించారు.

# క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

## - జిల్లా ఖో ఖో సంఘ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
## - ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు విశేష స్పందన

**సూర్య కరీంనగర్**

ఖో ఖో క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కరీంనగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ మహిళలు పురుషుల ఖో ఖో జట్ల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన సుడా చైర్మన్ క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు. గతంలో జిల్లా క్రీడాకారులు విశేష ప్రతిభ చాటి జిల్లా క్రీడ పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించారని ముందు మరింత మంది అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని అన్నారు.నిత్య శిక్షణతోనే క్రీడల్లో రాణించేందుకు అవకాశాలు ఉంటాయని అన్నారు.జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి క్రీడల్లో విజేతలుగా నిలిచేందుకు కృషి చేయాలన్నారు. ఖో ఖో క్రీడలో కరీంనగర్ కు మంచి పేరు ఉందని గుర్తు చేశారు.ఈ పోటల్లో కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల నుంచి 225 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరికి ఖో ఖో క్రీడను నిర్వహించి రాష్ట్రస్థాయిలో పాలొనే శిక్షణ శిబిరానికి 20 మంది మహిళలను, 20 మంది పురుషులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ప్రధాన కార్యదర్శి భాషా బోయిన వేణు గోపాల్, జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై మహేందర్ రావు, సంఘ ఉపాధ్యక్షులు కరీంనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, కోశాధికారి చిట్టి తిరుపతిరెడ్డి, జగిత్యాల జిల్లా సంఘ ప్రతినిధి డాక్టర్ ఏ రవీందర్, సిరిసిల్ల జిల్లా సంఘ ప్రతినిధి ఎస్కే మోహినిద్దీన్, కరీంనగర్ జిల్లా సంఘ సభ్యులు వి సూర్యప్రకాష్, కట్ట సంతోష్, వి శ్రీలత, రేణుక, యోగేష్, కరుణాకర్, అశోక్, రాజబాబు, అంతర్జాతీయ ఖో ఖో క్రీడాకారులు పండుగ ఆనంద్, వెంకటేష్, రాజు, జలంధర్, కోచ్ ఈ నరేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. పోటీల ముగింపు సమావేశానికి పెద్దపల్లి జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి ఏ సురేష్ ,సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు ఏ లక్ష్మణ్, మానకొండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ టి రమేష్‌లు హాజరై ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.






# "సూర్య" కథనానికి స్పందించిన తాజా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్

## - ప్రజా పాలనలో అభివృద్ధికి నోచుకొని అణగారిన దళిత వార్డులనీ అసంతృప్తి

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలపై ఈనెల 18న "సూర్య"దిన పత్రిక లో ప్రచురితమైన "ఇదేనా "ఇందిరా" నగర్ పాలన"అనే శీర్షిక కథనానికి జిల్లా తాజా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ స్పందించి ఇందిర నగర్ కాలనీ సందర్శించారు.ఈ సందర్భంగా కాలని నాయకులతో కలిసి ఆమె ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు 22 నెలలు పూర్తయిన కూడా దళిత వార్డులో ఒక్క రూపాయి అభివృద్ధికి కూడా నోచుకోలేదని, కెసిఆర్ హయాంలో వచ్చిన నిధులతోనే ఇప్పటికే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికైన అభివృద్ధి కోసం పార్టీ మారిన వారు ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం దళత కాలని నీ అభివృద్ధి చేయాలని పార్టీ తరుపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరంపెల్లి రాణి,పార్టీ రాయికల్ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, మాజీ కౌన్సిలర్‌లు మారంపెల్లి సాయి కుమార్, శ్రీరాముల సత్య నారాయణ,నాయకులు వినోద్ రాంప్రసాద్,రవి తేజ,వంశీ పాల్గొన్నారు.



# శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ విధుశేఖర భారతికి ఘన స్వాగతం

**సూర్య, వేములవాడ**

ధర్మ విజయ యాత్రలో భాగంగా వేములవాడ చెక్కపెల్లి బస్ స్టాప్ వద్ద శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి వేములవాడకు విచ్చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి సాదర స్వాగతం పలికిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ ఎం హరిత, ఎస్పీ మహేష్ బి గితే, ఈఓ రమాదేవి ఘన స్వాగతం పలికారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు.





# శ్రీ అన్నపూర్ణా దేవి, శ్రీ నంది ధ్వజస్తంభ పున ప్రతిష్ఠ కరపత్రం ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక శుద్ధ ఏకాదశి శనివారం తేదీ 1 నవంబర్ 2025 కార్తీక శుద్ధ త్రయోదశి నుండి సోమవారం 3 తేదీ వరకు జరిగే ప్రతిష్ట కార్యక్రమం శ్రీ అన్నపూర్ణాదేవి శ్రీ నందీ ధ్వజస్తంభ పున ప్రతిష్ట, రాత్రి కార్తీక దీపోత్సవం, త్రయాహ్నిక 108 జంటలచే లక్ష బిల్వార్చన సామూహిక శ్రీ ఉమామహేశ్వర వ్రత మహోత్సవ కార్యక్రమం ఆహ్వానం కరపత్రాన్ని శ్రీమాన్ నంబి వేణుగోపాల చారి కౌశిక, ఆలయ అర్చకులు గుంటిమఠం జగదీశ్వర్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీమన్ వేణుగోపాల చారి కౌశిక మాట్లాడుతూ జగిత్యాల సమీపమున కొండపై పూర్వకాలమున మునులు అనితర భక్తితో పరమేశ్వరుని అర్చించి ఘోరమైన తపస్సు చేసి మహాదేవుని ప్రసన్నము చేసికొని శివలింగమును ప్రతిష్ఠించిరి. నాటి నుండి శ్రీ గుట్టరాజరాజేశ్వరుడు తనను నమ్మిన వారికి కొంగు బంగారమై "ఇలవేలుపై" పూజలందుకొంటున్నాడు. శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి అతి పురాతనమైన దేవాలయంలో ప్రతిష్ట కార్యక్రమం జరుగును భగవత్ బంధువులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు, ఈ ప్రతిష్ట కార్యక్రమానికి పరమ పూజ్యులు శ్రీమద్ గనలింగ చరపట్ట అధ్యక్షులు 108 షట్ స్థల బ్రహ్మశ్రీ శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి వారి సమక్షంలో ప్రతిష్ట మరియు ప్రత్యేక పూజా కార్యక్రమంలో జరుగునని వారు తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అనువంశీయ ధర్మకర్తలు నరేందుల అమర్, పల్లెర్ల శంకర్రావు, కొత్తపెల్లి శ్రీనివాస్ వూటూరి శ్రీలత లక్ష్మీనరసింహారావు వూటూరి భాస్కర్, ప్రసాద్, వేణుగోపాల్, పాంపాటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేను కలిసిన బీర్పూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ కార్యవర్గం


**సూర్య బీర్పూర్**



బీర్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ట్రస్ట్ బోర్డ్ నూతన కార్యవర్గ సభ్యులుగా మూడేళ్ల కాలం పాటు నియామకం అయిన ట్రస్ట్ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛన్ని అందజేసి నియామకానికి సహకరించిన సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ట్రస్ట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, కొలుగురి దామోదర్ రావు,సుషీన్,రవి గౌడ్,హరీష్,నక్కల రవీందర్ రెడ్డి,బక్కశెట్టి ఆంజనేయులు, బొలిశెట్టి గంగారెడ్డి,కప్పల శ్రీకాంత్, ఆలయ నూతన ట్రస్టు సభ్యులు చేర్నేని శ్రీనివాస్, యశోద రమేష్ ,గుమ్మడి రమేష్, పూడూరి గంగమని, చల్లా లక్ష్మణ్, దేవన పెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్తన్న, చల్ల లక్ష్మణ్, ఎనిగంటి సతీష్, చెట్టుపల్లి సత్యనారాయణ, చెన్న గంగాధర్,సామ్రాట్, భీమనాతి లవన్, అల్లెపు సురేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల సమీక్ష సమావేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మగ్గిడి వెంకట్ నరసయ్య అధ్యక్షతన ఆదివారం సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో కొన్ని నిర్ణయాలు సమిష్టిగా చర్చించి తీసుకోవడం జరిగింది.బీసీలకు 42% రిజర్వేషన్ కొరకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పూర్తి మద్దతు తెలుపడం జరిగింది. హర్యానా అడిషనల్ డీజీపీ పురన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న కుల వివక్షను ఖండిస్తూ బాధ్యులపై చర్యకు డిమాండ్ చేసినారు ఇట్టి సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ ఉపాధ్యక్షులు నకుమల్ల లక్ష్మీనారాయణ అడ్వకేట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల నారాయణ, డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యామ్, జిల్లా అధ్యక్షులు కారంగుల వసంతరావు, కాయితి శ్రీనివాస్, బొట్ల రత్నయ్య, డివిజన్ సీనియర్ నాయకులు సురేందర్, పల్లె రవి పాల్గొన్నారు.